



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 208 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : శ్రీకాకుళం | శుక్రవారం 7 ఆగస్టు 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE 208 | PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : SRIKAKULAM | FRI 7 AUGUST 2026 | PRICE : 5/- RS

Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

## బొండా ఉమా రౌడీలను పోగేసి దాడికి పాల్పడ్డారు



- వైసీపీ దీక్షా శిబిరంపై అధికారమదంతో బొండా ఉమా దాడి చేశారన్న పేర్ని నాని
- ఇలాంటి దాడులు రాష్ట్ర చరిత్రలో మాయని మచ్చలా మిగిలిపోతాయని వ్యాఖ్య
- ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్న పేర్ని నాని

పెన్ పవర్ డెస్క్:విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ చేపట్టిన నిరాహార దీక్షా శిబిరంపై టీడీపీ శ్రేణులు దాడి చేసి టెంట్‌ను తొలగించారంటూ మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమా అధికారమదంతో రౌడీలను పోగేసి ఈ దాడికి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీ జరుపుతున్న ఇటువంటి దాడులు ఒక మాయని మచ్చగా మిగిలిపోతాయని విమర్శించారు. బొండా ఉమా

- మిగతా 2లో

## పరామర్శల పేరుతో బలప్రదర్శన ఎందుకు?

### జగన్‌పై మంత్రి అనిత విమర్శలు

- పరామర్శల పేరుతో బలప్రదర్శన చేస్తున్నారని ఆరోపణ
- నిందితులను పరామర్శిస్తున్నారని విమర్శ
- జగన్ పర్యటనల వీడియోలు ప్రదర్శించిన అనిత
- అంబులెన్స్‌కు దారి ఇవ్వలేదని వైకాపాపై ఆరోపణ
- పరామర్శల వల్ల ముగ్గురు చనిపోయారని ఆరోపణ
- ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్న

- మిగతా 2లో




## చంద్రబాబు, లోకేశ్ జోలికొస్తే
# తోలు తీస్తాం

### వైసీపీ నేతలకు బొండా ఉమా తీవ్ర హెచ్చరిక

- విజయవాడలో వైసీపీ నేతల దీక్షపై బొండా ఉమా ఫైర్
- డీఎస్సీపై చర్చకు రమ్మంటే పారిపోయారని ఎద్దేవా
- వెల్లంపల్లి ఎక్కడ కనిపిస్తే అక్కడ కట్టేస్తామని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ నేతలు చేపట్టిన నిరాహార దీక్ష వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన ఘాటుగా స్పందించారు. డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు చేయడంపై మండిపడిన ఆయన... అసలు అక్రమాలపై చర్చకు రమ్మంటే వైసీపీ నేతలు పారిపోయారని ఎద్దేవా చేశారు. పోలీసుల అనుమతి లేకుండా రోడ్డుపై కూర్చుని చంద్రబాబు, లోకేశ్‌లను బూతులు తిడితే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "శాంతియుతంగా నిరసన

- మిగతా 2లో



## ఎన్నికలకు సిద్ధంకండి..

### ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలు ఉండండి:

### మంత్రులకు నారా లోకేశ్ సూచన

- స్థానిక ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయన్న నారా లోకేశ్
- భారీ విజయం లక్ష్యంతో క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచన
- ఎల్-నినో పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్న లోకేశ్

పెన్ పవర్ డెస్క్:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తాల్సిన ప్రజా సమస్యలపై తన సహచర మంత్రులకు నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. స్థానిక పోరు

- మిగతా 2లో

## వైసీపీ అరాచకాలకు చెక్ పెట్టడానికి
# రెండు నిమిషాలు చాలు

### కేబినెట్ భేటీలో చంద్రబాబు

- రాజకీయం ముసుగులో జగన్ నేరాలకు పాల్పడుతున్నారన్న చంద్రబాబు
- డీఎస్సీపై వైసీపీ శ్రేణులు కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శ
- వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కూటమి శ్రేణులకు పిలుపు



పెన్ పవర్ డెస్క్:రాజకీయం ముసుగులో మాజీ సీఎం జగన్ తీవ్ర నేరాలకు పాల్పడుతున్నారని, వైసీపీ నేతల అరాచకాలకు చెక్ పెట్టడానికి తమకు కేవలం రెండు నిమిషాలు చాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఘాటుగా హెచ్చరించారు. అమరావతి సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీ ప్రక్రియపై కోర్టు చివాట్లు పెట్టినా పట్టించుకోకుండా వైసీపీ శ్రేణులు కావాలనే వివాదాలు సృష్టిస్తూ రాద్ధాంతం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ వ్యవహారంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని, తప్పుడు ఆరోపణలను క్షేత్రస్థాయిలో గట్టిగా తిప్పికొట్టాలని టీడీపీ నేతలు, శ్రేణులకు సీఎం సూచించారు. జగన్ ఎక్కడైనా పరామర్శలకు వస్తున్నారంటేనే అసలు ఏం జరుగుతుందోనని జనాలు భయపడే పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు.

## చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక..
## ఒక్కో కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

- 'నేతన్న సేవలో' పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల సాయం
- చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో సీఎం చేతుల మీదుగా పథకం ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్ల ప్రయోజనం
- ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే పింఛన్లతో పాటు పలు సంక్షేమ పథకాల అమలు
- చీరాల పర్యటనలో నేతన్నలతో ముఖాముఖి భేటీ కానున్న సీఎం చంద్రబాబు

- మిగతా 2లో





### డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్..
## విశాఖపై ప్రపంచ దిగ్గజాల చూపు

- విశాఖపై పెరుగుతున్న పెట్టుబడిదారుల ఆసక్తి
- నైట్ ఫ్రాంక్ నివేదికలో ముంబయికి ప్రపంచ టాప్-15లో చోటు
- హైదరాబాద్‌కు భారీ ప్రాజెక్టుల వరుస
- విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల అవకాశాలు
- క్లౌడ్, ఏఐతో పెరుగుతున్న డిమాండ్
- భారత్‌కు బలపడుతున్న గ్లోబల్ గుర్తింపు

- మిగతా 2లో

## పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్.. ఏపీ ప్రతిపాదన వెనక్కి

- పర్యావరణ ప్రతిపాదనను వెనక్కి పంపిన కేంద్రం
- ఈఏసీ నివేదికల ఆధారంగా నిర్ణయం
- ట్రిబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు
- పొరుగు రాష్ట్రాల ఆందోళనలను గుర్తుచేసిన కేంద్రం
- సీడబ్ల్యూసీ అనుమతులు తప్పనిసరని సూచన
- వివాదాల తర్వాతే కొత్త దరఖాస్తు పంపాలని హితవు

- మిగతా 2లో



## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్‌ధన్' పథకం

- పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్
- సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యం
- సీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర
- కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం
- గ్రామీణ ఉపాధి, పెట్టుబడులకు ఊతం

- మిగతా 2లో





### హైదరాబాద్ వాసులకు చల్లని కబురు..
## శనివారం వరకు వర్షాలు

- హైదరాబాద్‌లో శనివారం వరకు ఉరుములతో కూడిన వర్షాలు
- ప్రస్తుతం 12 శాతంగా ఉన్న వర్షపాతం లోటు తగ్గే అవకాశం
- తెలంగాణ వ్యాప్తంగా సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదు
- కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా అదనపు వర్షపాతం

- మిగతా 2లో


## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

- యూపీఐ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్
- యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం
- ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు
- పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం
- సాధారణ వినియోగదారులకు ప్రభావం ఉండదని సంకేతాలు

- మిగతా 2లో




పెన్ పవర్ డెస్క్:డిజిటల్ చెల్లింపులకు సంబంధించి కీలక మార్పులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశానికి మార్గం సుగమం చేసే 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (సవరణ) బిల్లు-2026'ను లోక్‌సభ గురువారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు పాస్ అయింది. ప్రస్తుతం




## డీప్‌ఫేక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..
## 3 గంటల్లో తొలగించాల్సిందే

- డీప్‌ఫేక్‌లపై కేంద్రం కఠిన నిబంధనలు
- సున్నితమైన ఫిర్యాదుల పరిష్కారానికి 2 గంటలే
- ఏఐ కంటెంట్‌కు గుర్తింపు వివరాలు తప్పనిసరి
- ఆటోమేటెడ్ వ్యవస్థలతో పర్యవేక్షణ
- డీప్‌ఫేక్ గుర్తింపునకు ఐఐటీల సాంకేతికత
- ఫిర్యాదుల కోసం అప్పీల్ వ్యవస్థ, 'సహయోగ్' పోర్టల్

పెన్ పవర్ డెస్క్:సోషల్ మీడియాలో కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న డీప్‌ఫేక్ వీడియోలు, ఆడియోలు, ఫొటోలకు అడ్డుకట్ట వేసేందుకు

- మిగతా 2లో

## కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం..
## దేశవ్యాప్తంగా 'క్యా బోలీ పబ్లిక్?'

- సెప్టెంబర్ నుంచి 'క్యా బోలీ పబ్లిక్?' ప్రచారం
- దేశవ్యాప్తంగా ప్రజలతో నేరుగా సంభాషణ
- విద్య వ్యాణిజ్యీకరణపై సీజేపీ విమర్శలు
- ఫీజుల భారం తగ్గించాలని డిమాండ్
- నిరుద్యోగాన్ని ప్రధాన సమస్యగా ప్రస్తావన
- ఎన్నికలకు దూరంగా ఉంటామని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:జంతర్‌మంతర్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్‌లపై చేపట్టిన ఆందోళనల తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్లాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్ణయించింది. సెప్టెంబర్ నుంచి 'క్యా బోలీ పబ్లిక్?'

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# జనం వచ్చారని గెలిచినట్లేనా? ఎత్తుగడలు ఎక్కడ?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం పోటెత్తుతున్నారు. ప్రాంతాలకు అతీతంగా ఆయనకు జేజేలు కొడుతున్నారు. కానీ ఆ జేజేలు ఓట్ల రూపంలో మారతాయా? అన్నది పెద్ద డౌటు. ఎందుకంటే జగన్ పర్యటనలకు వచ్చిన జనం ఎన్నికల సమయంలో ఓట్లు వేస్తారన్న గ్యారంటీ లేదు. జన సమూహాన్ని చూసి ఇక తాము గెలిచినట్లేనని వైసీపీ సీనియర్ నేతలు మాత్రం మురిసి పోవడం లేదు. ఎందుకంటే జగన్ కు ఇప్పటి నుంచి కాదు. 2012లో వైసీపీ పార్టీ పెట్టిన నాటి నుంచి జగన్ ఎక్కడ పర్యటనలకు వెళ్లినా వేలాది మంది వస్తున్నారు. స్థానిక నేతలు వారిని తరలిస్తున్నారా? లేక స్వచ్ఛందంగా తరలివస్తున్నారా? అన్నది పక్కన పెడితే వారిని చూసి గెలిచేస్తామనుకుంటే అంతకు మించిన వెర్రితనం మరొకటి ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

**బయటకు వస్తే చాలు...**

గత పద్నాలుగేళ్ల నుంచి జగన్ బయటకు వస్తే చాలు.. అది ఏ పర్యటన అయినా.. ఏ ప్రాంతమయినా తండోపతండాలుగా తరలి వస్తున్నారు. కానీ జగన్ గెలిచింది కేవలం 2019 మాత్రమేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. జగన్ కు వచ్చే జనాలను చూసిన వారికి ఎవరికైనా ప్రతి ఎన్నికల్లో జగన్ గెలుస్తారని భావిస్తారు. కానీ 2014, 2024లోదారుణ ఓటమికి గల కారణాలను మాత్రం ఇప్పటికీ వైసీపీ అధినేత జగన్ తెలుసుకోలేకపోతున్నారని అంటున్నారు. అనేక అంశాలు ఎన్నికలలో ప్రభావితం చేయనున్నాయి. కేవలం జన బలం మాత్రమే కాదు. యాటిట్యూడ్, విధానాలు, అభ్యర్థి ఎంపిక వంటి అంశాలు కీలకంగా పనిచేస్తాయి. అంతే తప్ప జనం వచ్చినంత మాత్రాన గెలిచినట్లు కాదని, రానంత మాత్రాన ఓడినట్లు కాదని కొందరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.

**చేయాల్సిందిదీ...**

జగన్ పర్యటనల్లో జనసందోహాన్ని చూసిన వారు ఎవరైనా ఇంత ఫాలోయింగ్ ఏంటి సామీ అని ఆశ్చర్యపడకమానరు. ఇటీవల కాలంలో ఆయన వరసగా పర్యటనలు చేస్తున్నారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో జగన్ పర్యటనలు వైసీపీ నేతల మాటల్లో సూపర్ సక్సెస్ అయ్యాయి. నిజమే.. సూపర్ సక్సెస్ అయింది నిజమే కాని దాని వల్ల అధికారం లభిస్తుందా? అన్నది పెద్ద సందేహం. ఎందుకంటే ఎన్నికల్లో ఎలక్షనీరింగ్ ముఖ్యం. ఇందులో టీడీపీని కొట్టేవారు లేరు. ఒక స్కెచ్ ప్రకారం, చంద్రబాబు వ్యూహాల ప్రకారం ఎన్నికల వేళ ఫలితం తారుమారయ్యేటట్లు చేయగలరు. అందుకే జనాన్ని చూసి గెలిచామని ఊహించుకుని ఊహల లోకంలో విహరించడం కంటే ...క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ కమిటీలను బలోపేతం చేసుకోవడం, అభ్యర్థుల ఎంపిక సక్రమంగా చేయడం, ప్రత్యర్థుల ఎత్తులు ముందుగానే పసిగట్టి వాటికి పై ఎత్తులు వేస్తేనే గెలవగలమని ఉత్తరాంధ్ర సీనియర్ నేత ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానించడాన్ని ఎవరూ కాదనలేరు. ఈ విషయాన్ని జగన్ తెలుసుకుంటే మంచిదని అంటున్నారు.

## డీప్‌ఫేక్‌లపై కేంద్రం ఉక్కుపాదం.. 3 గంటల్లో తొలగించాల్సిందే

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. అక్రమ కంటెంట్‌పై ఫిర్యాదు అందిన మూడు గంటల్లోనే తొలగించాలని మధ్యవర్తి వేదికలకు (ఇంటర్మీడియరీలు) ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఈ గడువు 36 గంటలు ఉండేది. లోక్‌సభలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈ వివరాలు వెల్లడించారు. డీప్‌ఫేక్‌లు, ఏఐతో రూపొందించిన తప్పుడు సమాచారం పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ నిబంధనలను బలోపేతం చేసినట్లు చెప్పారు.నగ్న చిత్రాలు, వ్యక్తుల వేషధారణను అనుకరించడం, అశ్లీల కంటెంట్ వంటి సున్నితమైన అంశాలపై వచ్చే ఫిర్యాదులను ఇకపై రెండు గంటల్లోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. గతంలో ఇందుకు 24 గంటల గడువు ఉండేది.ఏఐతో రూపొందించిన కంటెంట్‌కు స్పష్టమైన గుర్తింపు, సోర్స్ వివరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికలను కేంద్రం ఆదేశించింది. దీంతో వినియోగదారులు అది నిజమైనదా, కృత్రిమంగా రూపొందించిందా అనేది సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది.చట్టాలను ఉల్లంఘించే డీప్‌ఫేక్ కంటెంట్ తయారీ, ప్రచారాన్ని అడ్డుకునేందుకు ఆటోమేటెడ్ సాంకేతిక వ్యవస్థలను వినియోగించాలని కూడా సూచించింది. బాలల లైంగిక దోపిడీ, అనుమతి లేకుండా వ్యక్తిగత చిత్రాల ప్రచారం, వేషధారణ మోసాల వంటి కంటెంట్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.డీప్‌ఫేక్‌లను గుర్తించేందుకు ఐఐటీ జోధ్‌పూర్, ఐఐటీ మద్రాస్, ఐఐటీ ఖరగ్‌పూర్ అభివృద్ధి చేసిన ప్రత్యేక వ్యవస్థలను కూడా కేంద్రం ప్రస్తావించింది. అలాగే ఫిర్యాదుల పరిష్కారం కోసం గ్రీవెన్స్ అధికారుల నియామకం, కేంద్ర స్థాయిలో అప్పీల్ వ్యవస్థ, 'సహయోగ్' పోర్టల్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపింది.

# చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక.. ఒక్కో కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి వృత్తిని పరిరక్షించేందుకు ప్రజా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చేనేత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో 'నేతన్న సేవలో' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా చీరాలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు మొత్తం రూ.179 కోట్లు జమ కానున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వనప్పటికీ, చేనేత వృత్తిని, దాని వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది.ఈ కొత్త పథకంతో పాటు ఇప్పటికే ప్రభుత్వం చేనేత రంగానికి అనేక విధాలుగా మద్దతు అందిస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.150 కోట్లు వెచ్చిస్తోంది. అంతేకాకుండా, చేనేతల వృద్ధాప్య పింఛన్ వయసును 50 ఏళ్లకు తగ్గించి, రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. ఈ పింఛన్ల కోసం ఏటా రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ భరోసా వారి జీవనోపాధికి అండగా నిలుస్తోంది.చేనేత రంగాన్ని మౌలికంగా బలోపేతం చేసేందుకు కూడా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాజధాని అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల భారీ పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుండటం ఈ రంగ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు చీరాలలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, వేటపాలెం మండలం

కొత్తపేటకు చేరుకుంటారు. ఉదయం 11:05 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:35 గంటలకు జాండ్రపేటలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నేతన్నలతో ముఖాముఖి నిర్వహిస్తారు. సాయంత్రం 4:10 గంటలకు కొత్తపేటలో టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశంలో పాల్గొని, తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

## పరామర్శల పేరుతో బలప్రదర్శన ఎందుకు?

వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బలప్రదర్శన చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఆయన బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. బాధితులను కాకుండా నిందితులను పరామర్శించడం ఏంటని జగన్‌ను నిలదీశారు. ఆయన పర్యటనల్లో చోటుచేసుకున్న ఘటనలకు సంబంధించిన వీడియోలను మీడియాకు ప్రదర్శించారు."వైకాపా నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. బెట్టింగ్‌లో నష్టపోయి మృతి చెందిన వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారు. ఆయన కారు కింద ఓ వ్యక్తి పడినా పట్టించుకోకుండా వెళ్లిపోయారు.

అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా వైకాపా కార్యకర్తలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పరామర్శల సమయంలో మహిళలపై కూడా దాడులు జరుగుతున్నాయి. పోలీసులను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు" అని ఆరోపించారు.పరామర్శల పేరుతో నిర్వహిస్తున్న బలప్రదర్శనల వల్ల ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అనిత అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఒక్క మంచి పని అయినా జరిగిందా అని జగన్‌ను ప్రశ్నించారు.

## బొండా ఉమా రౌడీలను పోగేసి దాడికి పాల్పడ్డారు

- మొదటి పేజి తరువాయి

వంటి రౌడీలను ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శునకానందం పొందుతున్నారని, అయితే ఈ ఆనందం ఎంతో కాలం నిలవదని పేర్ని నాని మండిపడ్డారు. శిశుపాలుడి పాపాలు పండినట్లే చంద్రబాబు ప్రభుత్వ పాపాలను కూడా ప్రజలు లెక్కిస్తున్నారని, కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. "చంద్రబాబును ఏమైనా అంటే ఇళ్లకు వచ్చి కొడతామని బెదిరిస్తున్నారు. మీ చేతనైంది చేసుకోండి, ఎంతమందిని కొడతారో మేమూ చూస్తాం" అంటూ సవాల్ విసిరారు.

## పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్.. ఏపీ ప్రతిపాదన వెనక్కి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.

కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఈఏసీ పరిగణనలోకి తీసుకుంది.ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర

వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది.

రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

## చంద్రబాబు, లోకేశ్ జోలికొస్తే తోలు తీస్తాం

- మొదటి పేజి తరువాయి

తెలపాలనుకుంటే ధర్నా చౌక్‌లో చేసుకోవాలి. అంతేకానీ రోడ్డుపై కూర్చుని మా నాయకులపై దాడి చేస్తామంటే చూస్తూ ఊరుకోం. తోలుతీస్తాం. వెల్లంపల్లి శ్రీనివాస్ ఎక్కడ కనిపిస్తే అక్కడ కట్టేస్తాం" అని హెచ్చరించారు. ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే ఇకపై సహించేది లేదని, ప్రతిఘటన తప్పదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్.. విశాఖపై ప్రపంచ దిగ్గజాల చూపు

భారత్ డేటా సెంటర్ రంగంలో వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సెంటర్ కేంద్రాల్లో ఒకటిగా నిలిచింది. విశాఖపట్నం భారీ స్థాయి కొత్త డేటా సెంటర్ ప్రాజెక్టులకు ఆకర్షణీయ గమ్యంగా మారుతోంది. ఈ విషయాలు నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన తాజా నివేదికలో వెల్లడయ్యాయి.ప్రపంచంలోని 36 ప్రధాన డేటా సెంటర్ మార్కెట్లపై నిర్వహించిన అధ్యయనంలో ముంబయి ఆపరేషనల్ సామర్థ్యం పరంగా 15వ స్థానంలో నిలిచింది. అభివృద్ధి దశలో ఉన్న ప్రాజెక్టుల జాబితాలో 11వ స్థానాన్ని దక్కించుకుంది. హైదరాబాద్ ప్రస్తుతం 151 మెగావాట్ల సామర్థ్యంతో 27వ స్థానంలో ఉన్నా, 2.2 గిగావాట్లకు పైగా అభివృద్ధి ప్రణాళికలతో 19వ స్థానంలో నిలిచి వేగంగా విస్తరిస్తున్న కేంద్రంగా గుర్తింపు పొందింది.చెన్నై ఆగ్నేయాసియా ఇంటర్నెట్ ట్రాఫిక్‌కు కీలక కేంద్రంగా బలపడుతుండగా, బెంగళూరు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, పరిశోధన సంస్థల పెట్టుబడులను ఆకర్షిస్తోంది.మరోవైపు పూణె, ఢిల్లీ ఎన్‌సీటీ ప్రాంతంలో కూడా డేటా సెంటర్ల సామర్థ్యం పెరుగుతోంది. రెండో శ్రేణి నగరాల్లో విశాఖపట్నం, జామ్‌నగర్ భారీ గ్రీన్‌ఫీల్డ్ డేటా సెంటర్ ప్రాజెక్టులకు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని నివేదిక పేర్కొంది. ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలు, సముద్రగర్భ కేబుల్ కనెక్టివిటీ ప్రణాళికలు ఇందుకు దోహదపడుతున్నాయని వెల్లడించింది.క్లౌడ్ సేవల వినియోగం పెరగడం, కృత్రిమ మేధ వినియోగం విస్తరించడం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదగడం వల్ల భారత్‌లో డేటా సెంటర్లకు డిమాండ్ మరింత పెరుగుతోందని నైట్ ఫ్రాంక్ ఇండియా అభిప్రాయపడింది. విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల విస్తరణ, వేగవంతమైన అనుమతులు ఉంటే రానున్న దశాబ్దంలో భారత్ ప్రపంచంలోనే కీలక డేటా సెంటర్ల కేంద్రంగా ఎదిగే అవకాశముందని పేర్కొంది.

## హైదరాబాద్ వాసులకు చల్లని కబురు.. శనివారం వరకు వర్షాలు

హైదరాబాద్‌వాసులకు భారత వాతావరణ శాఖ ఊరటనిచ్చే వార్త అందించింది. శనివారం వరకు హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలుల వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వర్షాలతో నగరంలో ప్రస్తుతం నెలకొన్న వర్షపాతం లోటు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు హైదరాబాద్‌లో సాధారణంగా 313.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కానీ, కేవలం 277.3 మి.మీ. మేర మాత్రమే కురిసింది. దీనివల్ల సుమారు 12 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. రాబోయే వర్షాలతో ఈ లోటు భర్తీ కావడంతో పాటు, రాష్ట్రంలోని జలాశయాల నీటి మట్టాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం దాదాపు సాధారణ స్థితిలోనే ఉంది. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 402.1 మి.మీ. కాగా, ఇప్పటివరకు 379 మి.మీ. నమోదైంది. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 581 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 442.6 మి.మీ. మాత్రమే. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి.రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన తాజా బులెటిన్‌లో పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయవచ్చని అధికారులు అంచనా వేశారు.

## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

- మొదటి పేజి తరువాయి

యూపీఐ సహా కొన్ని డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) వసూలు చేయకుండా చట్టపరమైన నిబంధన ఉంది. తాజా సవరణతో ఆ నిబంధన తొలగనుంది. దీంతో భవిష్యత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశం ఏర్పడింది.ప్రస్తుతం ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపై సేవా రుసుములు అమల్లో ఉండగా, యూపీఐకి మాత్రం మినహాయింపు ఉంది. కొత్త బిల్లుతో ఆ పరిస్థితి మారనుంది.అయితే ఈ ఛార్జీలు సాధారణ వినియోగదారులపై కాదు. నిర్దిష్ట పరిమితికి మించిన యూపీఐ లావాదేవీలు చేసే పెద్ద వ్యాపారులు, వ్యాపార సంస్థలకే వర్తించే అవకాశం ఉందని సమాచారం. డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, మౌలిక సదుపాయాల సంస్థలకు ఆదాయం సమకూర్చడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఛార్జీల శాతం, ఏ స్థాయి లావాదేవీలకు వర్తిస్తాయనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు తర్వాత స్పష్టత ఇవ్వనున్నాయి.

## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్‌ధన్' పథకం

వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.23,731 కోట్ల వ్యయంతో 'గోబర్‌ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది.2026-27 నుంచి 2035-36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీయంగా 'కంప్రెస్డ్ బయోగ్యాస్' (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి.సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది.

కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభించనుంది.సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

## కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం.. దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్?'

- మొదటి పేజి తరువాయి

పేరుతో దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటించారు.ఛత్రపతి శంభాజీనగర్‌లో జరిగిన రెండు రోజుల జాతీయ కోర్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత దిప్కే మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.దేశంలో విద్య పూర్తిగా వ్యాపారంగా మారిందని దిప్కే విమర్శించారు. మొదటి తరగతి ప్రవేశానికే రూ.లక్షల ఫీజులు, భారీ విరాళాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మధ్యతరగతి, ఉద్యోగ కుటుంబాలు పిల్లలను చదివించడం భారంగా మారిందన్నారు. ఉన్నత విద్య, కోచింగ్ పేరుతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్య ప్రతి ఒక్కరి హక్కని, అది అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ అక్రమాలపై జరిగిన ఆందోళనల్లో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారని దిప్కే గుర్తుచేశారు. దేశంలో నిరుద్యోగం కూడా అత్యంత కీలక సమస్యగా మారిందన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘంపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటోందని వ్యాఖ్యానించారు. అధికారాన్ని ప్రశ్నించే స్వతంత్ర పాత్రను మీడియా పోషించాలని కోరారు.సీజేపీ ఎన్నికల్లో పోటీ చేయదని, ప్రజల హక్కుల పరిరక్షణ, పాలనలో సంస్కరణల కోసం ఒత్తిడి తెచ్చే శక్తిగా పనిచేస్తుందని దిప్కే స్పష్టం చేశారు.

## ఎన్నికలకు సిద్ధంకండి..

- మొదటి పేజి తరువాయి

అనుకున్న సమయానికే జరుగుతుందని స్పష్టం చేసిన లోకేశ్, కూటమి అభ్యర్థుల భారీ విజయానికి పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయికి వెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా నాయకులు ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలైనా గడిపి, వైసీపీ ప్రభుత్వ విధ్వంసాన్ని, కూటమి ప్రభుత్వం తెచ్చిన సంక్షేమాన్ని క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఈ ఉదయం మంత్రులతో నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు సూచించారు.ఇదే సమావేశంలో అసెంబ్లీ వ్యూహంపైనా చర్చించారు. రాష్ట్రంలో ఉన్న ఎల్-నినో పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. జలాశయాల్లోకి నీరు చేరుతుండటం కొంత ఊరటనిచ్చినప్పటికీ... ప్రభుత్వం వైపు నుంచి తొలి ప్రాధాన్యత తాగునీటి సరఫరాకే ఇవ్వాలని, ఆ తర్వాత పశుగ్రాస కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి శాసనసభను సరైన వేదికగా మలుచుకోవాలని మంత్రులకు పిలుపునిచ్చారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# అంగన్‌వాడీ కేంద్రంపై వచ్చిన వార్తకు అధికారుల వివరణ

**ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే నిర్వహణ.. సేవలకు అంతరాయం లేదు**

**సొంత భవనం కోసం ప్రతిపాదనలు.. అప్పటివరకు అద్దె ఇంట్లో కొనసాగింపు**



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని దుచ్చరపాలెం సెక్టార్, ఏబులం కుమ్మరవీధి అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం లేదంటూ 06-08-2026న పెన్ పవర్ దినపత్రికలో "అంగన్‌వాడీ భవనం లేక ఇబ్బందులు" అనే శీర్షికన ప్రచురితమైన వార్తపై సంబంధిత అధికారులు స్పందించారు. వార్తపై స్పందించిన సెక్టార్ సూపర్‌వైజర్ ఎల్.ఎస్. మాలతి దేవి ఏబులం కుమ్మరవీధి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తుల సమక్షంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణపై విచారణ చేపట్టారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సూపర్‌వైజర్ గ్రామస్తులకు వివరించారు. భవన నిర్మాణానికి అవసరమైన స్థల లభ్యత, పరిపాలనా అనుమతులు, నిధుల మంజూరు తదితర ప్రక్రియలు పూర్తయిన అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అప్పటి వరకు అంగన్‌వాడీ కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా సురక్షితమైన అద్దె ఇంట్లో కేంద్రాన్ని కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. అద్దె భవనం కోసం నెలకు రూ. 1,500లను అంగన్‌వాడీ కార్యకర్త ఖాతాకు జమ చేస్తున్నట్లు గ్రామస్తుల సమక్షంలో వివరించారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించాల్సిన సేవలన్నీ నిరంతరాయంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. సొంత భవనం నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, నిధుల మంజూరు ప్రక్రియ ప్రభుత్వ స్థాయిలో పూర్తయిన అనంతరం శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. తమ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం లేని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పత్రిక ద్వారా సమస్యను తెలియజేశామని తెలిపారు. తమ సమస్యపై స్పందించి గ్రామానికి వచ్చి వివరాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ తెలుసుకున్నారని సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు వైసిపి పంచాయతీ అధ్యక్షులు సోబోయి రామమూర్తి, కంకిపాటి సత్తిబాబు, కిల్లో చిరంజీవి, శ్రీరామ్, టి.సోబాబు, జోగిరాజు, యేసుబాబు, చిరు తదితరులు పాల్గొన్నారు.






PEN POWER 24 NEWS
పెన్ పవర్

## అంగన్‌వాడీ భవనం లేక ఇబ్బందులు

- 2007 నుంచి మినీ కేంద్రం.. ఈ ఏడాది జనవరిలో మెయిన్ సెంటర్‌గా గుర్తింపు
- వర్షాకాలంలో చిన్నారులకు అవస్థలు.. భవనం నిర్మించాలని డిమాండ్

**గూడెం కొత్తవీధి, పెన్‌పవర్, ఆగస్టు 5:** అంగన్‌వాడీ భవనం లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే భవనం నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని రింతాడ పంచాయతీ ఏబులం కుమ్మరివీధి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాన్ని వైసీపీ పంచాయతీ అధ్యక్షుడు సోబోయ్ రామూర్తి బుధవారం సందర్శించి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో 2007 నుంచి మినీ అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతోందని, ఈ ఏడాది జనవరి నుంచి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంగా గుర్తించినప్పటికీ భవనం లేకపోవడంతో చిన్నారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. గతంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి గ్రామస్థులు స్థలం ఇచ్చారని, అధికారులు స్థలాన్ని కొలతలు తీసుకున్న అనంతరం పనులు నిలిచిపోయాయని వివరించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో చిన్నారులు మరింత ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామూర్తి మాట్లాడుతూ అంగన్‌వాడీ భవనంతో పాటు గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం కూడా కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రామూర్తి గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి సత్తిబాబు, మల్లేశ్వరరావు, జోగిరాజు, గొల్లోరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

epaper.penpower.in | 2026-08-06 | Page: 4
For more details, visit epaper.penpower.in

# దీక్షా శిబిరాలపై దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం: బొత్స

**మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలపై పోలీసు దమనకాండ ఆరోపణ**

**బ్యూరో రిపోర్ట్ -- పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 6:** డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వైయస్సార్‌సీపీ మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఇదే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాలపై అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు దాడులకు పాల్పడడం, పలుచోట్ల పోలీసులు శిబిరాలను తొలగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమర్శించారు.

విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేపట్టిన దీక్షా శిబిరంపై అధికార పార్టీ కార్యకర్తలు దాడి చేసి టెంట్లు ధ్వంసం చేయడంతో పాటు, రాళ్లు, కోడిగుడ్లు విసిరి వైయస్సార్‌సీపీ కార్యకర్తలు, మహిళలపై దాడికి పాల్పడ్డారని బొత్స ఆరోపించారు. ఘటనను అడ్డుకోవాల్సిన పోలీసులు బాధితులపైనే చర్యలు తీసుకుని, మల్లాది విష్ణును అదుపులోకి తీసుకోవడం విచారకరమన్నారు.

పోలీసు వాహనంలో తరలిస్తుండగా ఒక మహిళా కార్యకర్త పార్టీ జెండా కర్రతో మల్లాది విష్ణుపై దాడి చేయడం, దీక్షా శిబిరంలోని టెంట్‌పై అసభ్యకర చర్యలకు పాల్పడటం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వైయస్సార్‌సీపీ చేపట్టిన దీక్షా శిబిరాలను పోలీసులు బలవంతంగా తొలగించడం, నిరసనలను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బొత్స విమర్శించారు. తమపై ఎలాంటి దమనకాండ జరిగినా డీఎస్సీ అక్రమాలపై న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.



# వంజంగిపాడులో రాజముద్రతో పట్టాల పంపిణీ

**రీ సర్వేపై అవగాహన కల్పించిన ఎమ్మార్వో రాజ్‌కుమార్**

**జి.మాడుగుల, పెన్ పవర్ ఆగస్టు 6 :** మండలంలోని సొలభం పంచాయతీ పరిధిలోని వంజంగిపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే అవగాహన ర్యాలీతో పాటు రాజముద్రతో కూడిన పట్టాల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జి.మాడుగుల ఎమ్మార్వో గిడ్డి రాజ్‌కుమార్ పాల్గొని పట్టాదారులను ఉద్దేశించి మాట్లాడారు. రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన రాజముద్రతో కూడిన పట్టాలను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. భూ సర్వే లేదా పట్టాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వీఆర్‌వో రాజేశ్వరి, సచివాలయం-2 వీఆర్‌వో రవిశివ, మాజీ ఎంపీటీసీ లకే బాలయ్యదొర, పెసా మండల అధ్యక్షుడు లకే రామకృష్ణ, గ్రామ ముస్నాబు లకే అబ్బాయిదొర, మంగళిదొర, తెల్లన్నదొర, పెసా వంజంగిపాడు క్లస్టర్ కార్యదర్శి కొర్ర సోమేశ్వరరావు, రాజాందొర కొండలరావు, కోటేశ్వరరావు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందాలంటే సమన్వయంతో పనిచేయాలి



**అధికారులకు ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జి రెడ్డి సూచన**

**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు, పెన్ పవర్, ఆగస్టు 6:** గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జి రెడ్డి సూచించారు. పాడేరు కలెక్టరేట్‌లో గురువారం జిల్లా అధికారులతో ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ టి. నిషాంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులకు అందుతున్న సేవలపై సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గిరిజనుల భూ, అటవీ హక్కుల సమస్యలను పరిష్కరించి, హక్కుల పత్రాల పంపిణీ వేగవంతం చేయాలని చైర్మన్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న గృహాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాలు లేని గ్రామాలను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మారుమూల గ్రామాల్లో తాగునీరు, విద్య, వైద్య సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కమిషన్ పర్యటనల సమయంలో కొందరు అధికారులు అందుబాటులో ఉండకపోవడంపై చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై కమిషన్ పర్యటనల్లో సంబంధిత అధికారులు తప్పనిసరిగా పాల్గొని, గ్రామస్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. "గిరిజనుల సమస్యలను సత్వరం పరిష్కరించడమే ఎస్టీ కమిషన్ ప్రధాన లక్ష్యం. వారి సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం" అని చైర్మన్, కమిషన్ సభ్యులు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ, అదనపు ఎస్పీ శృతి, ఆర్డీవో భుజంగరావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో అలసత్వం సహించేది లేదు

- నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి
- క్షేత్రస్థాయి అధికారులు తప్పనిసరిగా టూర్ డైరీ నిర్వహించాలి: జేసీ తిరుమాని శ్రీపూజ

**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు, పెన్ పవర్, ఆగస్టు 6:** జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిలో అలసత్వం, జాప్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాడేరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గురువారం జిల్లాలోని 11 మండలాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్), గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్, పీఏయూ తదితర శాఖల ఈఈలు, డీఈలు, ఏఈలతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. శాఖలవారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రహదారులు తదితర అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జేసీ సూచించారు. పనుల అమలులో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి, ఫోటోలతో కూడిన సమగ్ర నివేదికలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రతి ఇంజనీరింగ్ శాఖ ఈఈ వద్ద మండలాల వారీగా చేపడుతున్న పనుల పురోగతి, సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి పనికి ప్రారంభ తేదీ, లక్ష్యంగా నిర్ణయించిన పూర్తి తేదీ, ప్రస్తుత పురోగతి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా కాంట్రాక్టర్ల పనితీరును జేసీ సమీక్షించారు. పనుల్లో జాప్యానికి కారణమవుతున్న కాంట్రాక్టర్ల వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులపై అధికారులు క్షేత్రస్థాయిలో మరింత పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ప్రతి క్షేత్రస్థాయి అధికారి తప్పనిసరిగా టూర్ డైరీ నిర్వహించాలని జేసీ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో చేసిన పర్యటనలు, పరిశీలించిన పనులు, గుర్తించిన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను డైరీలో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకునే బాధ్యత సంబంధిత జిల్లా అధికారులదేనని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ కొండయ్య పడాల్, పీఏయూ ఈఈ రామకృష్ణ, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ఈఈ కె.వేణుగోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, 11 మండలాలకు చెందిన డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గిరిజన హక్కులు చట్టాలు పరిరక్షణకు చట్టబద్ధ పరిష్కారం కల్పించాలి...!

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు వినతి పత్రం
- అరకు ఎంపీ డాక్టర్ "గుమ్మ తనుజారాణి"

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:** గిరిజనుల విద్య, ఉద్యోగ, ఉపాధి హక్కులకు భంగం కలగకుండా జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ చట్టబద్ధ వ్యవస్థను అమలు చేయడంతో పాటు చట్ట సవరణలు చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను వైఎస్ఆర్సిపి, రాజ్యసభ లోక్ సభ సభ్యులు గురువారం న్యూఢిల్లీలో కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజారాణి మాట్లాడుతూ జీవో నెంబర్ 3, 1/70 చట్టానికి సంబంధించిన అంశాలను, గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి గిరిజనులకు న్యాయం జరిగేలా చట్టబద్ధ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశామన్నారు. గిరిజనులు రాజ్యాంగ బద్ధ హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేకూర్చాలని కోరడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, మేడ రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబురావు, లోక్ సభ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మద్దెల గురుమూర్తి పాల్గొన్నారు





# పెందుర్తిలో 31 మందికి రూ.22.46 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం పెందుర్తి, ఆగస్టు 6:** పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద 31 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.22,46,830 విలువైన చెక్కులను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి దరఖాస్తు చేస్తే 15 రోజుల్లోనే సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న చెక్కులతో పాటు కొత్తగా మంజూరైన చెక్కులను కూడా పంపిణీ చేసినట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## 98.4% మార్కులతో సత్తా చాటిన కొయ్యూరు విద్యార్థి...!

- హరి ఉత్సవ్ 2026లో ఘన సన్మానం...



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6 :**ఇంటర్ 2వ సంవత్సరం పరీక్షలలో కొయ్యూరు బైక్ మెకానిక్ పి.రామకృష్ణ కుమారుడు కుమార్ ఇంటర్ లో 98.4 మార్కులు సాధించి అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. 1000 కి 984 మార్కులు సాధించిన కుమార్ కి
విజయవాడలో జరిగిన హరి అకాడమీ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డీమెడీ టు బి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హరి ఉత్సవ్ 2026 – ఫ్యూచర్ లీడర్స్ కార్యక్రమంలో కుమార్ ను ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమ నిర్వాహకులు కుమార్ కి సర్టిఫికెట్ మరియు గోల్డెన్ మెడల్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కుమారుడి ఘన విజయంపై మెకానిక్ పి.రామకృష్ణ సంతోషం వ్యక్తం చేస్తూ, "కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని కుమార్ నిరూపించాడు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు.
కుమార్ ఈ అద్భుతమైన ఫలితంపై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

- అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి "పోట్టీక సత్యనారాయణ"



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:**కేంద్రంలో బిజెపి పార్టీ ప్రజా వ్యతిరేక పాలన ప్రతి ఒక్కరూ నిరసించాలని అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న చేపట్టే చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను మండలంలో అంతాడ పంచాయతీ మునసలి లోగురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొట్టికసత్యనారాయణ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యాన్నిపరిరక్షించేందుకు బ్యాలెట్ పద్ధతిలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సామాన్యులు తిండి తినలేని పరిస్థితి పెరిగిన ధరలు వల్ల నెలకొందని వాటిని తక్షణమే అరికట్టాలన్నారు. ముఖ్యంగా సార్వత్రిక విద్య, అందరికీ ఆరోగ్యం అందుబాటులోకి తీసుకురావాలని. వ్యవసాయ రైతులు పండించే పంటలకు మద్దతు ధర కు చట్టబద్ధత కల్పించాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేసి ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని తెలిపారు. కార్మిక హక్కులను పరిరక్షించి, దళితులు ఆదివాసీలపై జరిగే అకృత్యాలు దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు దీనిలో భాగంగానే ఈ నెల 6 నుండి 15 వరకు పాదయాత్రలు 17 నుండి 28 వరకు ప్రజాసంఘాలు ప్రచార ఆందోళనలు చేపట్టడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 1 ఢిల్లీలో వచ్చే పట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వియ్యపు నానాజీ, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లి సత్యనారాయణ, ఆడాకుల మాజీ సర్పంచ్ కుడుముల రాజు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీజేపీ ప్రజలను మభ్యపెడుతోంది: కాంగ్రెస్



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6:** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో పొందుపరిచిన హామీలనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తూ కొత్తగా రాష్ట్రానికి ఏమీ చేయలేదని కాంగ్రెస్ నాయకుడు జగన్ మురారి విమర్శించారు. బీజేపీ మాయమాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆయన ఆరోపించారు.
విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగలేదని కేంద్రం పార్లమెంట్‌లో స్పష్టం చేసిందని పేర్కొంటూ, ప్రైవేటీకరణను పూర్తిగా నిలిపివేస్తూ కేంద్రం లిఖితపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే స్టీల్ ప్లాంట్‌కు మరిన్ని నిధులు, సొంత గనులు కేటాయించాలని కోరారు.
రైల్వే జోన్, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, జాతీయ విద్యా సంస్థలు, మెట్రో రైల్ వంటి ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన విభజన చట్టంలోనే ఉన్నాయని, వాటిని అమలు చేస్తూ బీజేపీ ఘనత చాటుకుంటోందని విమర్శించారు.
ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని నిర్మాణం, దుగరాజపట్నం పోర్టు వంటి విభజన హామీల అమలులో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. లక్షల కోట్లు ఇచ్చామని చెబుతున్న బీజేపీ నాయకులు ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

## 2025 డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ విచారణకు డిమాండ్..

నేడు వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్ష



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6:** కూటమి ప్రభుత్వం నిర్వహించిన 2025 డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. డీఎస్సీ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని పార్టీ నాయకులు కోరారు.
అదేవిధంగా, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు.
ఈ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ "ఞా +వఅ౯ ఔూ=" పేరుతో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విశాఖపట్నంలోని ఇసుకతోట ఞుఅంబఎ ూనఋుతీవ సమీపంలోని భవనం వద్ద రిలే నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కవర్ చేసి ప్రజలకు చేరవేయాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## విశాఖలో సీఐడీ అధికారులకు బ్యాంకు మోసాలు, సైబర్ నేరాలపై శిక్షణ



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6 :** సీఐడీ ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నంలో బ్యాంకు మోసాలు, సైబర్ సంబంధిత నేరాలపై ఒక రోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (సీఐడీ) డాక్టర్ ఏ. రవిశంకర్, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్. శ్రీధర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఉ ప్రాంతీయ అధికారి డా. జి. ప్రేమ్‌కాజల్ ఆధ్వర్యంలో జరిగింది.
శిక్షణా కార్యక్రమంలో సైబర్ నిపుణుడు వి. నరసింహారావు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఎస్‌బీఐ ఎల్‌హెచ్‌ఓ విజయనగరం చీఫ్ మేనేజర్ చి. వి. సూర్యప్రకాశ్ బ్యాంకు మోసాలు, వాటి దర్యాప్తు విధానాలను వివరించారు. మాజీ సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రామకృష్ణ బ్యాంకు మోసాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, నూతన క్రిమినల్ చట్టాల అమలుపై ప్రసంగించారు.
శిక్షణలో బ్యాంకు మోసాల నివారణ, సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ సాక్ష్యాల సేకరణ, నూతన క్రిమినల్ చట్టాల అమలు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి చెందిన డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొని ఇంటరాక్టివ్ సెషన్లలో చురుకుగా పాల్గొన్నారు.
ఈ శిక్షణ ద్వారా అధికారులు, సిబ్బంది తమ దర్యాప్తు నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం లభించిందని సీఐడీ అధికారులు తెలిపారు.

## మా హక్కుల పోరాటానికి మీ ఆంక్షలు వద్దు సార్.!

- అధికారులను వేడుకుంటున్న ఆదివాసి సంఘాలు.
- మన్యం బంద్ విజయవంతానికి విస్తృత ప్రచారం.
- ఆదివాసులు,విద్యార్థులు,ఉ ద్యోగాలు,కార్మికులు, స్వచ్ఛందంగా పాల్గొనశీడి
- అనుమతుల పేరుతో పోలీసులు ఆంక్షలు. పెట్టొద్దు




**హుకుంపేట పెన్ పవర్ ఆగష్టు 6:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం ఆదివాసి ప్రజాసంఘాల పిలుపు మేరకు 8వ తారీకు శనివారం నిర్వహించే రాష్ట్ర మన్యం బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలంలో విస్తృతంగా ప్రచారం చేపట్టినట్టు సంఘ కార్యదర్శి టి క్రిష్ణరావు తెలియజేశారు.
ఈ సందర్భంగా అయన విలేకరుల తో మాట్లాడుతూ మండలంలోని 11 పంచాయితీ లకు చెందిన గ్రామాలకు ప్రచారం నిర్వహించినట్టు తెలిపారు.
బందు శనివారం కావడంతో ఆరోజు మైదాన ప్రాంతంనుండి సంతకు వచ్చే వ్యాపారులు రావడానికి అవకాశం ఉండదు కాబట్టి ప్రజలు ఏవిధమైన అటవీ ఉత్పత్తులు గానీ,సరుకులు గాని సంతకు తరలించ వద్దని ప్రజల్ని అయన కోరినట్టు తెలిపారు.
బంద్ విజయవంతానికి గ్రామాల్లోని ప్రజలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నారని అన్నారు.
ప్రభుత్వం జీఓ నెంబర్ 3కి ప్రత్యామ్నాయం చూపించడం,1/70 చట్టం రక్షించుకోవడం,వాటిని పటిష్టంగా అమలు చేయడం,తప్ప మరో మార్గం లేదన్నరూ.వాటి సాధన కోసం జరిగే ఆగస్టు 8 రాష్ట్ర మన్యం బంద్ ను అన్నివర్గాల ఆదివాసి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.
శాంతియుతంగా జరిగే ఈ బందు ను పోలీసులు అక్షలు విధించి బందులో పాల్గొనే ప్రజలకు ఆందోళనలకు గురి చేయొద్దన్నారు. పోలీసులు కూడా సాకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు కొర్ర.అప్పారావు,పి.దొర,సత్యానందం,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగేంతవరకు నిరసనలు తప్పవు.



డీఎస్సీ నియామకాల అక్రమాలపై కురుపాంలో వైసీపీ రీలే నిరాహార దీక్షలు.నిర్వహించిన మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి.

**కురుపాం ఆగష్టు 06 టెన్ పవర్.**కురుపాం మండల కేంద్రంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రీలే నిరాహార దీక్షలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని,పారదర్శకత లేకుండా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ప్రభుత్వం తక్షణమే దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే,డీఎస్సీ నియామకాలు జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.బాధిత అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.డీఎస్సీ అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై వైసీపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని,అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని ఆమె స్పష్టం చేశారు.నిరసన కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,డీఎస్సీ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## నూతన హౌసింగ్ ఏఈ గా దామోదరరావు నియామకం.



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 6:** కొయ్యూరు మండల నూతన గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గా జవ్వాది దామోదరరావు నియమితులయ్యారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల పై జిల్లా హౌసింగ్ పి. డి బాబు కొయ్యూరు మండలం ఏ.ఈ గా దామోదరరావు ను నియమించినట్టు ఆయన తెలిపారు. ఇకపై మండల పరిధిలో ఉన్న 33 పంచాయితీల్లో గృహ నిర్మానాణాల
పై ప్రజలు,లబ్ధిదారులు నూతన హౌసింగ్ ఏ ఈ గానియమితులైన దామోదరరావు ను 9014257614 గల నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాల్సిందిగా హౌసింగ్ శాఖ అధికార్లు ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు విశాఖ ట్రాఫిక్ పోలీసుల వినూత్న ప్రయోగం: టైర్లతో ప్రత్యేక స్పీడ్ స్టాపర్ల ఏర్పాటు

- రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్నాం :
- ట్రాఫిక్ ఏడీసీపీ అన్నెపు నరసింహమూర్తి



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్ట్ 06** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నగర ట్రాఫిక్ పోలీసులు ఓ నూతన ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. "సేఫ్ డ్రైవింగ్ – సేవ్ లైఫ్" అనే కాన్సెప్ట్‌లో భాగంగా ఆర్ఎంబీ జంక్షన్ వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు టైర్లతో రూపొందించిన ప్రత్యేక స్పీడ్ స్టాపర్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక స్పీడ్ స్టాపర్లను ట్రాఫిక్ ఏడీసీపీ అన్నెపు నరసింహమూర్తి,ట్రాఫిక్ ఏసీపీ జి. భవ్యరెడ్డి మరియు ట్రాఫిక్ సీఐ రమణతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏడీసీపీ అన్నెపు నరసింహమూర్తి మాట్లాడుతూ... నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఆర్ఎంబీ జంక్షన్ వంటి ప్రధాన కూడళ్ల వద్ద వాహనదారులు పరిమితికి మించిన వేగంతో వెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకే ఈ టైర్ స్పీడ్ స్టాపర్లను ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ప్రయాణికులు వేగాన్ని తగ్గించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను బాధ్యతగా పాటిస్తేనే తమ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోగలరన్నారు.
పోలీసు వ్యవస్థ చేపడుతున్న ఈ భద్రతా చర్యలకు వాహనదారులు మరియు నగర ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ముఠా కార్మికులకు ఈఎస్ఐ అమలుపై అవగాహన సదస్సు నిర్వహించిన సీఐటీయూ




**సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6 :** విశాఖ జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ముఠా కార్మికులకు ఈఎస్ఐ (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్) అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు.


ఈ కార్యక్రమానికి ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ రవికుమార్, పర్మినెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ వల్లభ నాయుడు, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) �& జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి సన్యాసి నాయుడు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, పదిమంది లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులు పనిచేసే సంస్థలకు ఈఎస్ఐ వర్తిస్తుందని తెలిపారు. కార్మికుల నుంచి 0.75 శాతం, యాజమాన్యం నుంచి 3.25 శాతం చందా చెల్లించడం ద్వారా వైద్య సేవలు, జీతంతో కూడిన సెలవులు, ఈఎస్ఐ మెడికల్ కళాశాలల్లో పిల్లలకు రిజర్వేషన్, కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. ఈ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్మికులకు అవగాహన కల్పించారు.

వల్లభ నాయుడు, సన్యాసి నాయుడు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నెలకు రూ.21 వేల లోపు ఆదాయం ఉన్న అర్హులైన ఉద్యోగులు ఈఎస్ఐ సేవలను పొందవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, చదువుతున్న పిల్లలు, వివాహం అయ్యే వరకు కుమార్తెలు కూడా ఈ పథకం ప్రయోజనాలను పొందే అవకాశం ఉందని చెప్పారు. ముఠా కార్మికులు ఒకే యాజమాన్యం వద్ద కాకుండా వేర్వేరు చోట్ల పనిచేయడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను యాజమాన్యాలతో చర్చించి పరిష్కరించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్ మాట్లాడుతూ, ముఠా కార్మికులకు ప్రస్తుతం పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా పథకాలు, పని గంటలు, సెలవులు వంటి కార్మిక హక్కులు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఠా కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, బీమా వంటి సౌకర్యాలతో కూడిన సమగ్ర చట్టాన్ని తీసుకురావడంతో పాటు భవన నిర్మాణ కార్మికుల తరహాలో ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ అమలుకు ప్రభుత్వం, అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి పథకాన్ని విస్తృతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో విశాఖ జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ సీనియర్ గౌరవాధ్యక్షుడు వై. రాజు స్వాగతోపన్యాసం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బారావు, బి. వెంకట్రావు, బి. జగన్, చంద్రమౌళి, ముఠా మేస్త్రీలు ఎన్. రమణ, సూరిబాబు, నాయుడు, అప్పారావు, శ్రీను తదితరులతో పాటు సిమెంట్, ఐరన్, ఫుడ్ గ్రెయిన్స్, మార్బుల్, గ్రానైట్, టైల్స్, ప్లైవుడ్, గ్లాస్, బేవరేజ్ కార్పొరేషన్, హోమ్ నీడ్స్ లోడింగ్ పనులు నిర్వహిస్తున్న ముఠా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న

- నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నేడు సింహాచల శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి శ్రీ కె. తిరుమలేశ్వరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారి మహిమాన్వితమైన కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

తదుపరి శ్రీ స్వామివారిని దర్శించుకుని దర్శనానంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, శ్రీ స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అలాగే శ్రీ స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించి సత్కరించారు.

## డీఎస్సీ ఫలితాలపై ఆందోళనరిలే దీక్షలకు శ్రీకారం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 06 :** డీఎస్సీ--2025 నియామకాల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గ పరిధిలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యా యి. జీవీఎంసీ గాంధీ పార్కు వద్ద మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భం గా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్షలు రాసిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఫలితాల విడుదల అనంతరం నిబంధనలను మార్చి, కొత్త కోటాలను ప్రవేశపెట్టి అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేశార ని విమర్శించారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీ.బీ.ఐ.తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఉద్యోగాలు కల్పించే వరకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అందించాలని కోరారు. అలాగే, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి ముందు వాసుపల్లి గణేష్ కుమార్‌తో పాటు పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కళారూపాల ప్రదర్శనలు నిర్వహించారు. యమధర్మరాజు, చిత్రగుప్తుల పాత్రలతో కూడిన నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక విభాగం నాయకురాలు వంగపండు ఉషారాణి మాట్లాడుతూ, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, వార్డు స్థాయి నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. 9వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని పార్టీ నాయకులు తెలిపారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ..

**అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు, యూనిఫాంల పంపిణీ**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, పెందుర్తి, ఆగస్టు 6 :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు--2026 పోస్టర్లను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆవిష్కరించారు.

పెందుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ నీలవేణి, సబ్బవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ లలిత కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించడం ద్వారా శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని తెలిపారు. అనంతరం పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వల్ల పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అంశాలపై గర్భిణులు, బాలింతల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆరోగ్య, అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.

కార్యక్రమంలో భాగంగా పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ చేయడంతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు యూనిఫాంలు (చీరలు) అందజేశారు. అలాగే ఎనిమిది నెలల చిన్నారులకు అన్నప్రాశన నిర్వహించగా, మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు ప్రీ-స్కూల్ నమోదు కార్యక్రమంలో భాగంగా స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు,




యూనిఫాం కిట్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.

'బేటీ బచావో -- బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించే పోస్టర్లను కూడా విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీమాలతి నగేష్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లి రాము నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ సింహాచలం, ఏఎంసీ వైస్ చైర్మన్ గోరపిల్లి సోమనాయుడు, ఏఎంసీ డైరెక్టర్లు, జనసేన, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దగా డీఎస్సీపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాటం





- విశాఖ ఉత్తర నియోజకవర్గం లో రిలే నిరాహార దీక్షలు
- కూటమి ప్రభుత్వం వల్ల కష్టపడి చదివి పరీక్షలు రాసిన డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం జరిగింది..
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు మాపోరాటం ఆగదు
- వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ కె.కె రాజు గారు..

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6:** డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరహార దీక్ష మొదటి రోజు సత్యం జంక్షన్ వద్ద చేపట్టారు.

విశాఖ జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ కె. కె రాజు గారు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్షలో విద్యార్థులు, యువత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె. కె రాజు గారు మాట్లాడుతూ ఈ రాష్టంలో మూడు లక్షలుకు పైగా నిరుద్యోగులు డీఎస్సీ పరీక్షలు రాస్తే ఫలితాలు వచ్చిన తర్వాత +రూలు మార్చి, ఫలితాలు చార్ట్ మార్చి కొత్తగా స్పోర్ట్స్ కోట తీసుకువచ్చి కుటమి ప్రభుత్వము డీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకుందని అన్నారు.

దగాపడ్డ ప్రతి డీఎస్సీ అభ్యర్థులు తరుపున, ఫీజు ప్రియంబర్స్మెంటు రాలేని విద్యార్థులు తరఫున మా నాయకుడు గౌ" ,శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని..మరి ముఖ్యంగా డీఎస్సీలో జరిగిన అక్రమాలకు బాధ్యతవహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు మా పోరాటము ఆగదని అన్నారు.

ఈకార్యక్రమంలో నియోజవర్గంలో మాజీ కార్పొరేటర్లు జజుజ సభ్యులు,నాజుజ సభ్యులు నియోజకవర్గ పరిశీలకులు సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు 14, 25, 26, 42, 43 వార్డుల వైసీపీ ప్రెసిడెంట్స్, సీనియర్ నాయకులు, మహిళలు, విద్యార్థులు యువత తదితరులు పాల్గొన్నారు

# కొక్కితపాడు గ్రామంలో 45 మంది గిరిజన రైతులకు భూ హక్కు పట్టాలు

**మీ భూమి--మీ హక్కు కార్యక్రమంలో పంపిణీ**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 6:** కూటమి ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వేలో భాగంగా 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమం ద్వారా గిరిజన రైతులకు భూ హక్కు పట్టాలను పంపిణీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలోని కొక్కితపాడు గ్రామంలో గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన 45 మంది గిరిజన రైతులకు భూ హక్కు పట్టాలను జీకే వీధి మండల డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తమ భూములకు హక్కు పత్రాలు అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. భూ హక్కు పట్టాలు తమ భూమిపై మరింత భరోసా కల్పిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, వీఆర్వో సత్యవతి, మాజీ సర్పంచ్ వంశీకృష్ణ,పేసా ఉపాధ్యక్షుడు గిరిబాబు, కూటమి నాయకులు పంద్రా నూకరాజు, ఈశ్వరరావు, శ్రీనివాస్‌రావు, వీరయ్యదొర, పేసా కమిటీ సభ్యులు బాలయ్య, దొరబాబు, త్రినాథ్, త్రిమూర్తులు, వసుపరి తిమోతి, చిన్నబాయ్, గ్రామ పెద్దలు లక్ష్మణ్‌రావు, బుజ్జిబాబు, దేవుడు, సావిత్రి, సత్తిబాబు, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## గొడ్డలి పార్టీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎమ్మెల్యే పల్లా



**గాజువాక:పెన్ పవర్, ఆగస్టు 06:** ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసకీ చేస్తూ నడిపిన గొడ్డలి పార్టీని ప్రజలు దూరంగా ఉంచాలని,ఆ పార్టీ నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవిఎంసి 67వ వార్డులో మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే పల్లా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.నాడు రాష్ట్రాన్ని బాగు చేస్తాడనే నమ్మకంతో ప్రజలు వైసీపీకి పట్టం కడితే రాష్ట్రాన్ని అన్నింటా ముంచేసాడని ఆరోపించారు.ఉన్న ఇదేళ్లూ జగన్ నిరంకుశ పాలన సాగిస్తూ ప్రజల్ని అయోమయానికి గురి చేసారని విమర్శించారు.కూటమి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వచ్చే ఏడాదిలో పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని,అమరావతి పనులు కూడా చకచకా జరుగుతున్నాయని తెలిపారు.భావితరాల కోసం భోగాపురం విమానాశ్రయాన్ని నిర్మిస్తే దానిని కూడా రాజకీయంగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.2029 ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని,ఇంటింటికి వెళ్లి ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాస్,వార్డు అధ్యక్ష,కార్యదర్శులు పల్లా రంగా యాదవ్,కొమ్మనాపల్లి సింహాచలం,క్లస్టర్ ఇంచార్జి వాసు,కమలాకరరావు,తుఫాను,ఆడారి రాము,మహిళా అధ్యక్షురాలు కనక భవాని,ఆంజనేయ,బైపిల్లి గాంధీ,కనకరాజు,అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిలో బెల్ట్ షాపులపై పోలీసుల మెగా దాడులు

**6 మంది అరెస్ట్ -- 55 మద్యం బాటిళ్లు స్వాధీనం**



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, భీమిలి, ఆగస్టు 6:** పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దివాకర్ యాదవ్ ఆదేశాల మేరకు రాబడి సమాచారం ఆధారంగా భీమిలి పోలీసులు గురువారం బెల్ట్ షాపులపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి మొత్తం 55 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంటస్తంభం ప్రాంతానికి చెందిన అమరాన నూకరాజు వద్ద నుంచి 6 బాటిళ్లు, ఎగువపేటకు చెందిన కారి నర్సి నర్సియ్యమ్మ వద్ద నుంచి 8 బాటిళ్లు, పుక్కల్లా దాసు వద్ద నుంచి 14 బాటిళ్లు, చిన్న బజారుకు చెందిన జల్లలమూడి జయకృష్ణ వద్ద నుంచి 9 బాటిళ్లు, సంగివలసకు చెందిన కనగళ్ల మసేను వద్ద నుంచి 11 బాటిళ్లు, కోడిమాలి రాజు వద్ద నుంచి 7 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

నిందితులపై ఎక్సైజ్ చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా సి.ఐ దివాకర్ యాదవ్ మాట్లాడుతూ, అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఎక్కడైనా ఇటువంటి కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గిరిజన విద్యార్థులతో కలిసి భోజనం చేసిన శిరీషా దేవి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 6:** గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి, సంక్షేమ సదుపాయాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ మిరియాల శిరీషా దేవి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం మారికవలస ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ బాలికల గురుకుల పాఠశాలను కమిటీ సభ్యుడు పేరాబత్తుల రాజశేఖరం, ఇతర అధికారులతో కలిసి ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, పరిశుభ్రత నిర్వహణ తదితర అంశాలను ఆమె పరిశీలించారు. విద్యార్థులకు నా ణ్యమైన విద్యతో పాటు అనుకూలమైన అభ్యాస వాతావర ణాన్ని కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.
అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఆమె, ఆహారం నాణ్యత, మెనూ, పోషకాహార ప్రమాణాలపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా ఆహారాన్ని అందిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, పాఠశాల అనుభవాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని ఆమె ప్రశంసించారు.ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యాస ఫలితాలు, పోటీ పరీక్షలకు శిక్షణ, డిజిటల్ విద్య, సహపాఠ్య కార్యక్రమాల అమలుపై చర్చించారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ పి.వి. సుబ్బారెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ యు. నాగమునియ్య, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ం

## అభివృద్ధి , సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ కూటమి ప్రభుత్వము :మాజీ మంత్రి కిడారి శ్రావణ్



**గాజువాక:పెన్ పవర్, ఆగస్టు06:** గొడ్డలి పార్టీ ఈ రాష్ట్రానికి పెను ప్రమాదకరమని, జగన్మోహన్ రెడ్డి సారుద్యంలో వైకాపా చేసిన విధ్వంసం నుండి వికాసం వైపు తీసుకెళ్తూ నవ్యాంధ్రను స్వర్ణాంధ్రప్రదేశ్లోకి తీసుకు వెళుతున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దక్కుతుందని గిరిజన కార్పొరేషన్ చైర్మన్ ,గాజువాక పరిశీలకుడు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. 74 వ వార్డు పరిధి 274 పోలింగ్ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించి రెండేళ్ల కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు ఈ రాష్ట్రంలో వైకాపా నాయకులు తప్ప నూటికి 90 శాతం మంది ప్రజలు కూటమి పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారని ఇంటింటికి తెలుగుదేశం పార్టీకి వస్తున్న స్పందన నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం ఇన్చార్జి ప్రసాదుల శ్రీనివాస్ మరియు. పల్లా రమణ మాజీ 74 వార్డు అధ్యక్షుడ జాజులు గంగరాజు 274ఇన్చార్జ్ అమరపిని శంకర్. మరియు సీనియర్ టిడిపి నాయకుడు చిన్నోడు. వెంపల్ నగర్ గ్రామ పెద్దలు గల్లా శంకర్ సాయిరాం. మొల్లి దేవా. వియ్యపు అప్పలనాయుడు మరియు ముఖ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు

## కెరీర్ గైడెన్స్ మహిళలు, బాలికలపై నేరాల పట్ల అవగాహన...!

సిఐ శ్రీనివాసరావు విద్యార్థినీలకు సూచన.




**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 6:** కళాశాల, ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు చదువుపై పూర్తి దృష్టి సారిస్తూ తమ అభిరుచులు, సమర్ధ్యాలకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించేసుకొని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం కెరీర్ గైడెన్స్, మహిళలు బాలికలపై నేరల నివారణ సోషల్ మీడియా సద్వినియోగం తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ... విద్యార్థినీలు చదువుపై పూర్తి దృష్టి సారించి,తమ అభిరుచులు ,సామర్ధ్యాలుకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించి, కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలియజేశారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాపిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మైనర్లు వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాలని , రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్,సైబర్ వేధింపులు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాల దూరంగా ఉండాలని తెలిపారు. అలాంటి సమస్య ఎదురైతే తక్షణమే పోలీసులు,ఉపాధ్యాయులకు తెలపాలన్నారు. పాఠశాలలో సి ఐ శ్రీనివాసరావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎల్. రాంబాబు, గాంధీ మాస్టర్, పలువురు ఉపాధ్యాయులు విధ్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అన్ని వార్డులు సమానమే -చింతకాయల పద్మావతి



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 7) :**నర్సీపట్నం మున్సిపాలిటీలో 1, 2వ వార్డుల పరిధిలో ఉన్న పీనారిపాలెం, కళాసి కాలనీ, బీసీ కాలనీ, చాకలి కాలనీలలో సుమారు రూ.1.81 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, కాలువలకు గురువారం ఘనంగా ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీసీ కాలనీలో స్వర్గీయ చింతకాయల వరహాలు దొర విగ్రహానికి పూలమాలవేసి పద్మావతి నివాళులర్పించారు. ఒకటవ వార్డులో రూ.84 లక్షలు, రెండవ వార్డులో రూ.64 లక్షల విలువైన పనులు పూర్తి కాగా, రెండవ వార్డులో మరో రూ.33 లక్షల పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డు మహిళలు మేళతాళాలు, డీజే సౌండ్‌లు, కోలాటాలు, వివిధ వేషధారణలతో అతిథులకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం పద్మావతి రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చింతకాయల పద్మావతి మాట్లాడుతూ.. 1, 2వ వార్డులు అయ్యన్నపాత్రుడికి పుట్టినిల్లు లాంటివని, అభివృద్ధి కార్యక్రమాల్లో ఈ వార్డులు ఎప్పుడూ ముందుంటాయని కొనియాడారు. గత రెండేళ్లుగా నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి పరుగులు పెట్టిస్తున్నామని, నర్సీపట్నం మున్సిపాలిటీకి ఏకంగా రూ.242 కోట్లు తీసుకొచ్చామని తెలిపారు. అందులో రూ.185 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించే ప్రాజెక్టును చేపట్టామని, అలాగే పట్టణంలో రూ.32 కోట్లతో 189 రోడ్లు, కాలువల నిర్మాణాలు జరుగుతున్నాయని వెల్లడించారు. రూ.2 కోట్లతో జిందాల్ కంపెనీ ద్వారా చెత్త ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఏ ఒక్క వార్డు పట్ల పక్షపాతం లేకుండా 28 వార్డుల్లో ఒకే రకంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో1, 2 వార్డుల టిడిపి ఇన్చార్జ్ లాలం మురళీకృష్ణ, మాజీ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి, మాజీ కౌన్సిలర్ వరహాలమ్మ, డాబా శ్రీను, రాజేశ్వరరావు, లోవ, శేఖర్, మోహన్, పెదప్పలనాయుడు, కూటమి కుటుంబ సభ్యులు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్‌కు 5జీ స్పెక్ట్రమ్ కేటాయించాలి:



ఎన్ఎఫ్‌టీఈ జాతీయ అధ్యక్షుడు
సి.కె. ముక్తివనన్

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6:** ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్‌ను బలోపేతం చేయాలంటే తక్షణమే 5జీ స్పెక్ట్రమ్ కేటాయించాలని ఎన్ఎఫ్‌టీఈ (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్) జాతీయ అధ్యక్షుడు సి.కె. ముక్తివనన్ డిమాండ్ చేశారు.
బీఎస్ఎన్ఎల్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ సమావేశం గురువారం విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో సర్కిల్ అధ్యక్షుడు కె.వి. రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎఫ్‌టీఈ జాతీయ అధ్యక్షుడు సి.కె. ముక్తివనన్, అర్బన్ బ్యాంక్ జాతీయ ఫెడరేషన్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య హాజరై ప్రసంగించారు. ప్రారంభంలో ఎన్ఎఫ్‌టీఈ సర్కిల్ కార్యదర్శి ఎ. నాగేంద్రబాబు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.
ఈ సందర్భంగా సి.కె. ముక్తివనన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్‌ను బలహీనపరుస్తూ ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశ ప్రజలకు కీలక సేవలు అందిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు 4జీ మాత్రమే ఇచ్చి, ప్రైవేటు సంస్థలకు 5జీ అవకాశాలు కల్పించడం సమంజసం కాదన్నారు. బీఎస్ఎన్ఎల్‌కు వెంటనే 5జీ స్పెక్ట్రమ్ కేటాయించి సంస్థను పోటీ సామర్థ్యంతో తీర్చిదిద్దాలని కేంద్రాన్ని కోరారు.
ఉద్యోగుల పదోన్నతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని, ఒకే కేడర్‌లో ఉద్యోగులు పదవీ విరమణ చేసే వరకు కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగుల పట్ల కొంతమంది ఉన్నతాధికారుల వ్యవహార శైలి మారాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులకు సిమ్ కార్డుల విక్రయ లక్ష్యాలు విధించడం సరికాదని, వారి విధులకు భిన్నంగా వ్యాపార లక్ష్యాలు అప్పగించడం అన్యాయమని పేర్కొన్నారు. సిఎస్‌సీ కేంద్రాల్లో ఎనిమిది గంటల పని సమయం ఉన్నప్పటికీ, ఉద్యోగులతో దాదాపు 14 గంటలు పని చేయించడం కార్మిక చట్టాలకు విరుద్ధమని ఆరోపించారు. బదిలీలు, పదోన్నతుల విధానాల్లో పారదర్శకత పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని విమర్శించారు. సమస్యలపై ప్రశ్నించే హక్కు, సమ్మె హక్కు క్రమంగా పరిమితమవుతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో ఈ నెల 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ఆందోళనలో ఉద్యోగులంతా పాల్గొనాలని, నవంబర్‌లో జరగనున్న దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో ఎన్ఎఫ్‌టీఈ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కార్యదర్శి ఎ. నాగేంద్రబాబు, బీఎస్ఎన్ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, ఏఐటీయూసీ నాయకులు అచ్యుతరావు, పడాల రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వం.

- మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి.
- ఏడాదికో 4 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?
- సచివాలయ వ్యవస్థతో లక్షలనిరుద్యోగులకు కొలువులిచ్చిన ఘనత జగన్‌దే.
- చింతపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జల్లి హలియారాణి ధ్వజం.



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 6.** అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గత రెండున్నరేళ్ల కాలంలో నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని చింతపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు జల్లి హలియారాణి ధ్వజమెత్తారు. యువతను మోసం చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గురువారం చింతపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ?ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, ఏడాదికి నాలుగు లక్షల చొప్పున కొలువులు ఇస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగులను నిలువునా దగా చేశారని హలియారాణి మండిపడ్డారు. 'యువగళం' పాదయాత్రలో లోకేశ్ ప్రకటించిన మూడు లక్షల ఉద్యోగాల హామీ నీటిమూటగానే మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన 26 వేల డీఎస్సీ పోస్టుల్లో.. గత వైకాపా ప్రభుత్వం సిద్ధం చేసిన 18 వేల పోస్టులు కూడా కలిసి ఉన్నాయన్న వాస్తవాన్ని యువత గ్రహించాలన్నారు. ప్రస్తుతం ఇచ్చిన కొద్దిపాటి ఉద్యోగాలను సైతం అర్హులను కాదని, అనర్హులకు కట్టబెడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ?గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి యువతకు పెద్దపీట వేశారని హలియారాణి గుర్తుచేశారు. నూతన సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ఏకంగా 1.65 లక్షల శాశ్వత ఉద్యోగాలు కల్పించారని, అందులో ఒక్క ఏజెన్సీ ప్రాంతంలోనే 11 వేల మందికి పైగా ఉపాధి పొందారని వివరించారు. డీఎస్సీ, పోలీసు, వైద్యారోగ్యం, గ్రూప్-1, గ్రూప్-2 తదితర విభాగాల్లో సుమారు 5.16 లక్షల పోస్టులను భర్తీ చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానిదేనన్నారు. వీటితో పాటు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, వలంటీర్ వ్యవస్థల ద్వారా మరో 5 లక్షల మందికి ఉపాధి కల్పించి, వారి కుటుంబాలకు భరోసా కల్పించారని ప్రశంసించారు. ?"ఢిల్లీలో నిరుద్యోగ యువత చేసిన ఆందోళనలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ఔన్నత్యాన్ని చాటుకున్నారు. అదే తరహాలో రాష్ట్రంలో డీఎస్సీ అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ?ముఖ్యమంత్రి కుమారుడిగా లోకేశ్ తన హుందాతనాన్ని నిరూపించుకోవాలని, లేకుంటే లక్షలాది మంది నిరుద్యోగుల దృష్టిలో మోసగాడిగా మిగిలిపోక తప్పదని ఆమె హెచ్చరించారు. ప్రధాన ప్రతిపక్షంగా యువతకు అండగా ఉంటామని, పార్టీ అధినేత వై.ఎస్.జగన్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతామని హలియారాణి స్పష్టం చేశారు.

## ఢిల్లీలో ఏజెన్సీ సేంద్రియ ఉత్పత్తుల సందడి.

- అంతర్జాతీయ ఆర్గానిక్ ఎక్స్‌పోలో 'మాతోటా ఎఫ్‌పీఓ' స్టాల్‌కు విశేష ఆదరణ.
- గిరిజన రైతుల కృషిని కొనియాడిన స్పైసెస్ బోర్డు ఉన్నతాధికారులు.
- త్వరలో చింతపల్లి పర్యటనకు హామీ.





**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 6.**దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ ఆర్గానిక్ అండ్ నేచురల్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోలో అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన రైతుల ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆగస్టు 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రదర్శనలో చింతపల్లికి చెందిన మాతోటా ట్రైబల్ ఫార్మింగ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌పీఓ) ఏర్పాటు చేసిన స్టాల్‌కు సందర్శకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఉత్పత్తుల రంగాల్లో పనిచేస్తున్న ప్రపంచస్థాయి కంపెనీలు, రైతులు, ఎగుమతిదారులు, బయ్యర్లు పాల్గొనే ఈ వేదికపై.. చింతపల్లి, జీకే వీధి మండలాల పరిధిలోని గిరిజనులు అత్యంత సహజసిద్ధంగా పండించిన పసుపు, మిరియాలు, అరకు కాఫీ, రాజ్మా తదితర ఉత్పత్తులను మాతోటా ఎఫ్‌పీఓ ప్రదర్శనకు ఉంచింది. గిరిజన రైతుల కష్టానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు, విస్తృతమైన మార్కెట్ అవకాశాలను ఒడిసిపట్టడమే లక్ష్యంగా ఈ సంస్థ కృషి చేస్తోంది. ఈ ప్రదర్శనలో మాతోటా ఎఫ్‌పీఓ స్టాల్‌ను భారత సుగంధ ద్రవ్యాల బోర్డు (స్పైసెస్ బోర్డ్) చైర్‌పర్సన్ సంగీతా విశ్వనాథ్, బోర్డు సీఈఓ మరియు కార్యదర్శి ఎం.ఎస్. మణివన్ (ఐఏఎస్) ప్రత్యేకంగా సందర్శించారు. ఏజెన్సీ రైతులు పండిస్తున్న సేంద్రియ ఉత్పత్తులను, వాటి నాణ్యతను నిశితంగా పరిశీలించిన వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎలాంటి రసాయనాలు వాడకుండా వంద శాతం ప్రకృతి సిద్ధంగా పండిస్తున్న గిరిజన రైతుల కృషిని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు కొనియాడారు. మాతోటా ఎఫ్‌పీఓ అభివృద్ధికి భవిష్యత్తులో పూర్తిస్థాయి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. త్వరలోనే చింతపల్లిలోని మాతోటా ఎఫ్‌పీఓ కార్యాలయాన్ని స్వయంగా సందర్శించి, అక్కడి భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏజెన్సీ రైతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాతోటా ఎఫ్‌పీఓ సీఈఓ చిన్నారావు మాట్లాడుతూ.. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ తర్వాత అత్యధికంగా పసుపు సాగే జరుగుతోందని స్పష్టం చేశారు. ఎటువంటి రసాయనాలు లేకుండా సేంద్రియ పద్ధతుల్లో పండిస్తున్న ఈ ఏజెన్సీ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లో అపారమైన డిమాండ్ ఉందని, ఈ ఎక్స్‌పో ద్వారా మన రైతులకు మరింత మేలు జరగనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ విదేశాలకు చెందిన బయ్యర్లు, వ్యాపార ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో మాతోటా సంస్థకు వస్తున్న ఆదరణ చూస్తుంటే, రానున్న రోజుల్లో గిరిజన రైతుల వ్యవసాయానికి మహర్దశ పట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో స్పైసెస్ బోర్డ్ ఆంధ్ర-ఒడిశా ప్రతినిధి కళ్యాణి, మాతోటా ప్రమోటింగ్ సంస్థ అయిన గిరిజన వికాస్ సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలతోనే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం

* జీకే వీధిలో అవగాహన ర్యాలీ.. గర్భిణీలు, బాలింతలకు సూచనలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 6:** ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకుని జీకే వీధి మండలంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ జీకే వీధి ప్రాజెక్టు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లి పాలు పట్టించాలని, పుట్టినప్పటి నుంచి మొదటి ఆరు నెలల వరకు ఇతర ఆహారం, ద్రవ పదార్థాలు ఇవ్వకుండా కేవలం తల్లి పాలు మాత్రమే అందించాలని అధికారులు సూచించారు. తల్లి పాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు పలు అనారోగ్య సమస్యల నుంచి శిశువును రక్షిస్తాయని వివరించారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో జీకే వీధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు డి.వలసమ్మ, డి.మోహిని, ఎల్.ఎస్. మాలతీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.




## మన్యం బంద్ జయప్రదం చేయండి

* జి.మాడుగుల మండల కేంద్రంలో
* రాష్ట్ర మన్యం బంద్ పోస్టర్ ఆవిష్కరణ .



**జి.మాడుగుల పెన్ పవర్ ఆగస్ట్(8)** జరుగు రాష్ట్ర మన్యం బందును జయప్రదం చేయాలి.
ఈ సందర్భంగా ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు తరడా రాము జీవో నెంబర్ 3 సాధన కమిటీ జిల్లా కార్యదర్శి మత్స్యరా నారాయణరాజు మాట్లాడుతూ
ఆగస్టు 8 తేదీన జరుగు రాష్ట్ర మన్యం బంద్ యొక్క ముఖ్య ఉద్దేశం ఆదివాసి ప్రాంతంలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ జీవో నెంబర్ 3 కు ప్రత్యామ్నాయ జీవో ఇస్తూ 100శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలని ఆదివాసి ప్రాంతంలో స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని.
సుప్రీంకోర్టులో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి గిరిజనేతరులు 1672 మంది 1/70 చట్టం సవరణ చేయాలని పిటిషన్ వేసినందున మన రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ పిటిషన్ వేసి1/70 చట్టం రక్షించడానికి ఆదివాసుల పక్షాన బలమైన వాదనలు వినిపించాలని. అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్1గా కొనసాగిస్తున్నట్లు జీవో ఇవ్వాలని ఈ అంశాల మీద ఆగస్టు ఎనిమిదో తేదీన జరుగు రాష్ట్ర మన్యం బందును అన్ని వర్గాల ప్రజలు మేధావులు ఉద్యోగులు నిరుద్యోగులు విద్యార్థులు కార్మికులు కర్షకులు వ్యాపారస్తులు వాహనదారులు అందరూ స్వచ్ఛందంగా బందులో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వనుగు సన్యాసి దొర కొర్రా కోటి బాబు గిరిజన సంఘం మండల నాయకులు బాణం ధర్మారావు వంజారి పిన్నమనాయుడు కిముడు రామన్న కిలో చిట్టిబాబు, వండ్లాబు గణేష్ , సరసంగి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ సీనియర్ నేతకు జనసేన నాయకుల పరామర్శ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 6:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీకి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ప్రెసిడెంట్ మా ఊరు రామారావును జనసేన పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రామారావును ఆయన నివాసంలో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి రామారావు ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనందరావు,మాజీ పీఏసీఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, మాజీ సర్పంచ్ పి.కృష్ణవంశీ, జనసేన పంచాయతీ అధ్యక్షుడు విరోజీ త్రిమూర్తులు,పీసా కార్యదర్శి జి.దొరబాబు, జనసేన పార్టీ పంచాయతీ కోశాధికారి ఎస్.కె.మహమ్మద్, మాజీ వార్డు సభ్యులు జే.బాలరాజు, గుంట త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ పాదయాత్ర ప్రారంభం




**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6:** "మోదీని సాగనంపుదాం -- దేశాన్ని రక్షించుకుందాం, దేశంలో మార్పు కావాలి" అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న దేశవ్యాప్త పాదయాత్రలు భీమిలి నియోజకవర్గంలోని తగరపువలసలో ప్రారంభమయ్యాయి.
అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ప్రారంభమైన ఈ పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎ. విమల, రాష్ట్ర సమితి సభ్యుడు ఎం. పైడిరాజు, జిల్లా కార్యదర్శి ఎస్.కె. రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు, కార్మిక హక్కుల పరిరక్షణ, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, విశాఖలో ఆర్ఆర్‌బీ కేంద్రం ఏర్పాటు, డేటా సెంటర్ల వల్ల పర్యావరణ నష్టాన్ని అరికట్టడం, తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం తదితర డిమాండ్లను వారు ప్రస్తావించారు. అలాగే సెప్టెంబర్ 1న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

## విద్యతో పాటు నైపుణ్యాలను కలిగి ఉన్నప్పుడు ప్రాణించగలం.



* మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమను తాము సిద్ధం చేసుకోవాలి.
* ఏఐ యుగంలో సాంకేతిక నైపుణ్యాలే ఆయుధం.
* విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 6.**మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) పై ప్రత్యేక దృష్టి సారించాలని, అప్పుడే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఎస్పీ అమిత్ బర్దర్ స్పష్టం చేశారు. గురువారం చింతపల్లి మండలంలో పర్యటించిన ఆయన స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని అమరావతి వొకేషనల్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా విధానంలో, సమాజంలో పోటీతత్వం విపరీతంగా పెరిగిందన్నారు. ప్రతి యువతీ యువకుడు ఈ పోటీని తట్టుకుని నిలబడాలంటే అదనపు నైపుణ్యాలు పెంపొందించుకోవడం అత్యవసరమన్నారు. చదువుకున్న ప్రతి విద్యార్థీ మూస పద్ధతిలో ఒకే లక్ష్యం వైపు పరుగెత్తకుండా, ప్రత్యామ్నాయ మార్గాలను సైతం అన్వేషించాలన్నారు. ఒకే రంగంపై ఆధారపడకుండా విభిన్న రంగాల్లో శిక్షణ పొంది, తమ సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచ గతిని మారుస్తోందని ఎస్పీ గుర్తుచేశారు. పెరుగుతున్న కంప్యూటర్ ఆధారిత నైపుణ్యాల అవసరాన్ని విద్యార్థులు ముందే పసిగట్టాలన్నారు. భవిష్యత్తు అంతా సాంకేతికత చుట్టూనే తిరుగుతుందని, ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని యువత తమ నైపుణ్యాలకు పదును పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఆధునిక సాంకేతికతను ఒడిసిపట్టుకుని ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా, సమసమాజ అభివృద్ధిలో యువత కీలక భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి డి.ఎస్.పి తిరుపతిరావు, సీఐ సింహాచలం, ఎస్సై జి వీరబాబు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం పై అధ్యయనం కొరకు క్షేత్ర పరిశీలన చేసిన వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు




**జి.మాడుగుల.పెన్ పవర్.ఆగస్ట్(6)** వ్యవసాయ సాగుపై ఎల్ నినో ప్రభావం పై అధ్యయనం కొరకు జి. మాడుగుల మండలం లోని గొడ్డువలస, ఎం నిట్టా పుట్టు, రోలంగి పుట్టు గ్రామ పంట పొలాలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు మండల వ్యవసాయ అధికారి పరిశీలన చేశారు. అనంతరము రైతులకు కొన్ని సూచనలు చేశారు.
ఈనెల మొదటి వారం లోపు వర్షాలు పడి నీరు లభించేటట్లయితే 40-45 రోజుల వయసున్న ముదురు నారును దగ్గర దగ్గరగా నాటుకోవాలని సూచించారు. ఎరువులు వేసే అలవాటున్న రైతులు ఎకరాకు ఒక బస్తా డి.ఎ.పి ఎరువును నాటే ముందు దమ్ములో యూరియా వేయాలని తెలిపారు.
వర్షాలు పడక ఆలస్యం అయ్యే పక్షంలో వరి పంటను నిలిపి వేసి, రాగి పంటను నేరుగా వెదజల్లి గాని నారు పోసుకొని గాని సాళ్ళల్లో నాటుకోవాలని సూచించారు. రాగి పంట లో అంతర పంటగా కంది వేయదలిస్తే ప్రతి 5 సాళ్ళ రాగికి ఒక సాలు కంది 5:1 నిష్పత్తి లో వేసుకోవాలని సూచించారు. అలాగే ఆరుతడి పంటలైన పెసర మరియు మినుములు కూడా సాగు చేయవచ్చని తెలిపారు. రైతులందరూ తప్పకుండా పంటల ఇన్సూరెన్సు చేయించుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహ పరిశోధన సంచాలకులు డా. డి ఆదిలక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త డా. బాల హుస్సేన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి గాయత్రి రైతులు పాల్గొన్నారు.

## ఉరుములు, మెరుపులతో విశాఖను వణికించిన భారీ వర్షం..

### జలమయమైన నగరం

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6**: ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం గురువారం సాయంత్రం విశాఖ నగరాన్ని అతలాకుతలం చేసింది. ఒక్కసారిగా కుండపోతగా కురిసిన వర్షంతో నగరంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నెమ్మదించగా, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
పాదచారులు కూడా నీటిలోనే ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీల్లో వరదనీరు ఉధృతంగా ప్రవహించి, వర్షపు నీరంతా నేరుగా సముద్రంలోకి చేరిపోవడం నగరంలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థపై మరోసారి చర్చకు దారితీసింది.
నగరంలో తగిన సంఖ్యలో ఇంకుడు గుంతలు లేకపోవడం వల్ల వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి మళ్లించే అవకాశం కోల్పోతున్నామని నిపుణులు సూచిస్తున్నారు. వర్షపు నీటి నిల్వ, ఇంకుడు గుంతల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.
భారీ వర్షాల నేపథ్యంలో ఉరుములు, మెరుపుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, విద్యుత్ స్తంభాలు, చెట్ల సమీపంలో నిలబడవద్దని హెచ్చరించారు.
వాతావరణ శాఖ అంచనా ప్రకారం, మరో 24 గంటల పాటు విశాఖ జిల్లాలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

## సరైన పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్: జీకే వీధి ఎస్సై సురేష్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 6:**వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, పత్రాలు సక్రమంగా లేకుంటే వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని గూడెం కొత్తవీధి ఎస్సై సురేష్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర, ఇతర వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ (ఆర్సీ), ఇన్సూరెన్స్ తదితర ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. అనంతరం వాహనదారులకు అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై సూచించారు. అలాగే వాహనాల పత్రాలు తమ పేరునే ఉండేలా చూసుకోవాలని, ఇతరుల పేరుతో ఉన్న వాహనాలను కొనుగోలు చేసిన వారు వెంటనే ఆర్సీ బదిలీ చేసుకోవాలని తెలిపారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమంగా చేసుకునేందుకు ఈ నెల 15వ తేదీ వరకు గడువు ఇస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు. గడువు అనంతరం పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రమాదం జరిగిన సమయంలో బీమా సౌకర్యం పొందేందుకు వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు పక్కాగా ఉండటం ఎంతో ముఖ్యమని వాహనదారులకు వివరించారు. తనిఖీల్లో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థిగా మారిన గురువు.

ఉద్యోగంతో చేస్తూనే. పరిశోధన చేసి పి హెచ్డి సాధించిన వంతినిబ. బాలాజీ



**హుకుంపేట పెన్ పవర్ ఆగస్టు 6** :అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో. హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న. వంతినిబ బాలాజీ ఇతను.
ముంచంగి పుట్టు మండలం, కిలగడ గ్రామానికి చెందిన వంతిని బ. చిట్టయ్య, చెల్లమ్మ దంపతుల కుమారుడు వంతినిబ.బాలాజీ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాయ్స్ వన్ హుకుంపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగంతో పాటు పరిశోధన చేసి పీహెచ్డీ పట్టా పొంది గిరిజన సమాజానికి ఆదర్శంగా నిలిచారు. బాలాజీ మాస్టారు.విద్యార్హతలు:
2000-2002 సంవత్సరాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్,
మరియు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ డిగ్రీ, అంతేకాకుండా
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం నుండి పెదబయలు, ముంచింగిపుట్టు మండలాల ఆదివాసీల సాహిత్యం పరిశీలనఅనే అంశంపై ఎం .ఫిల్ డిగ్రీ కూడా పూర్తి చేశారు.
పీహెచ్డీ పరిశోధన
ఆచార్య జర్రా అప్పారావు ఆధ్వర్యంలో భూషణం కథలు - ఒక పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్డీ డిగ్రీని తన సొంతం చేసుకున్నారు
మారుమూల గిరిజన గ్రామం నుండి వచ్చి, ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూనే పట్టుదలతో చదివి ఈ ఉన్నత శిఖరాన్ని అధిరోహించారు. గిరిజన విద్యార్థులకు, యువతకు ఆయన సాధన ఒక స్ఫూర్తిగా నిలిచారు దీనిని ఉద్దేశించి స్నేహితులు గ్రామస్తులు ఆయనకి అభినందనలు తెలిపారు


# మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో నాతవరంలో వైసీపీ రిలే నిరాహార దీక్షలు....

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్....
- డీఎస్సీ పేపర్ లీకేజ్ ఘటనపై మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని వైసీపీ నేతల డిమాండ్......




**నాతవరం,పెన్ పవర్ (ఆగస్టు 6):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలోని నాతవరం మండల కేంద్రంలో గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నాయకత్వం వహించగా, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డెట ప్రసాద్, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బొడ్డెడ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు.
డీఎస్సీ పరీక్ష పేపర్ లీకేజ్ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, నిరుద్యోగ భృతి అమలు, విద్యార్థులు మరియు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం జరిగే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షల్లో మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, ఎంపీపీ లక్ష్మణమూర్తి, జడ్పీటీసీ కవరపు అప్పలనరస, పైలా సునీల్, రాష్ట్ర పామాయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైల పోతురాజు,కరక రాజు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఎం.ఎస్.ఎస్. నాయుడు బాధ్యతల స్వీకరణ



**పాడేరు పెన్ పవర్ ఆగస్ట్ (6)** పాడేరు ఆర్టీసీ డిపో నూతన డిపో మేనేజర్‌గా ఎం.ఎస్.ఎస్. నాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపో అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.
అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గడివలస గ్రామానికి చెందిన ఎం.ఎస్.ఎస్. నాయుడు గతంలో పలాస ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించారు. అక్కడి నుంచి బదిలీపై పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నియమితులై బాధ్యతలు చేపట్టారు.
బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నాణ్యమైన రవాణా సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రయాణికులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు.
అదేవిధంగా బస్సుల సమయపాలన, పరిశుభ్రత, భద్రత, సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా ప్రతి ఉద్యోగి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డి.వి. శ్రీనివాస్, అకౌంట్స్ ఇంచార్జ్ కె. కోటేశ్వరావు. మరియు ఆఫీస్ సిబ్బంది నూతన డిపో మేనేజర్ ఎం.ఎస్.ఎస్. నాయుడికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఆయన నాయకత్వంలో పాడేరు డిపో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసి అరణ్యగర్జన సభ మరియు రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేయాలి.

- వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుగా తెలియజేస్తున్నాం.

గబ్బాడి శేఖర్



**జి.మాడుగుల పెన్ పవర్ ఆగస్ట్(6)** ఆదివాసి అఖిలపక్ష సంయుక్త సంఘాల ఆధ్వర్యంలో 1/70 చట్టం పరిరక్షణ మరియు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టాన్ని తక్షణమే అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఆగస్టు 7న పాడేరులో నిర్వహించనున్న ఆదివాసి అరణ్యగర్జన సభను మరియు 8న రాష్ట్ర మన్యం బంద్ ను విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు గబ్బాడి శేఖర్ పిలుపునిచ్చారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో జీవో నెం. 3 విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఆదివాసీల హక్కులను పరిరక్షించే 1/70 చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ శాంతియుత ర్యాలీ, సభకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ఆదివాసీ ప్రజలు, యువత, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మన్యం బంద్ జయప్రదం చేయండి

- జి.మాడుగులు మండల కేంద్రంలో
- రాష్ట్ర మన్యం బంద్ పోస్టర్ ఆవిష్కరణ .



**జి.మాడుగుల పెన్ పవర్ ఆగస్ట్(6)** జరుగు రాష్ట్ర మన్యం బందును జయప్రదం చేయాలి.
ఈ సందర్భంగా ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు తరడా రాము జీవో నెంబర్ 3 సాధన కమిటీ జిల్లా కార్యదర్శి మత్స్యరా నారాయణరాజు మాట్లాడుతూ
ఆగస్టు 8 తేదీన జరుగు రాష్ట్ర మన్యం బంద్ యొక్క ముఖ్య ఉద్దేశం ఆదివాసి ప్రాంతంలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ జీవో నెంబర్ 3 కు ప్రత్యామ్నాయ జీవో ఇస్తూ 100శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలని ఆదివాసి ప్రాంతంలో స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని.
సుప్రీంకోర్టులో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి గిరిజనేతరులు 1672 మంది 1/70 చట్టం సవరణ చేయాలని పిటిషన్ వేసినందున మన రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ పిటిషన్ వేసి1/70 చట్టం రక్షించడానికి ఆదివాసుల పక్షాన బలమైన వాదనలు వినిపించాలని. అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్1గా కొనసాగిస్తున్నట్లు జీవో ఇవ్వాలని ఈ అంశాల మీద ఆగస్టు ఎనిమిదో తేదీన జరుగు రాష్ట్ర మన్యం బందును అన్ని వర్గాల ప్రజలు మేధావులు ఉద్యోగులు నిరుద్యోగులు విద్యార్థులు కార్మికులు కర్షకులు వ్యాపారస్తులు వాహనదారులు అందరూ స్వచ్ఛందంగా బందులో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వనుగు సన్యాసి దొర కొతారి కోటి బాబు గిరిజన సంఘం మండల నాయకులు బాణం ధర్మారావు వంజారి పిన్నమనాయుడు కిముడు రామన్న కిలో చిట్టిబాబు, వండ్లాబు గణేష్ , సరసంగి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# అర్హులకూ అందని 'తల్లికి వందనం'!



ఎలిజిబుల్ జాబితాలో పేరున్నా.. ఖాతాల్లో జమకాని నగదు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 6:**కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం క్షేత్రస్థాయిలో అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని, అర్హత ఉన్నప్పటికీ నగదు అందక గిరిజన పేద కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు కంకిపాటి సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.పథకం కింద నగదు జమ ప్రారంభమై రోజులు గడుస్తున్నా, ఎలిజిబుల్ జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ అనేక మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఇప్పటికీ నగదు జమ కాలేదని ఆయన తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లుల్లో పలువురికి నగదు అందలేదని పేర్కొన్నారు.ఈ-కేవైసీ, ఎన్‌పీసీఐ లింకింగ్, ఆధార్--బ్యాంకు ఖాతా అనుసంధానం వంటి సాంకేతిక సమస్యల పేరుతో అర్హులైన పేదలను సచివాలయాలు, ఇతర కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదని సత్తిబాబు అన్నారు. ప్రభుత్వం పథకాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు."ఎలిజిబుల్ జాబితాలో పేరు ఉన్నప్పటికీ తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరం. సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే వాటిని ప్రభుత్వం, అధికారులు పరిష్కరించాలి. పేద తల్లులను కార్యాలయాల చుట్టూ తిప్పకూడదు" అని ఆయన అన్నారు.ఇదిలా ఉండగా, అర్హత ఉండి తొలి విడతలో నగదు అందని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఫిర్యాదులు, దరఖాస్తుల స్వీకరణ గడువును ఆగస్టు 7వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు వెంటనే తమ గ్రామ సచివాలయాన్ని సంప్రదించి జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని, ఆధార్--బ్యాంకు ఖాతా అనుసంధానం, ఎన్‌పీసీఐ తదితర సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు.అయితే గడువు ముగిసేలోపు అర్హులైన ప్రతి విద్యార్థి తల్లికి పథకం నగదు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సత్తిబాబు కోరారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల్లో సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టి, ఒక్క అర్హత ఉన్న కుటుంబం కూడా పథకం ప్రయోజనం కోల్పోకుండా చూడాలని డిమాండ్ చేశారు."తల్లికి వందనం పేరుతో పథకం ప్రకటించి, అర్హులైన తల్లులకు నగదు అందకపోతే ఆ పథకం ఉద్దేశమే నెరవేరదు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలి" అని సీపీఐ నేత సత్తిబాబు డిమాండ్ చేశారు.

# పోలీసుల అదుపులో పరారీలో ఉన్న గంజాయి నిందితుడు

జీ మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ లక్ష్మణరావు. స్థానిక ఎస్సై పీ నాని.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 06.**గంజాయి కేసులో పరారీ ఉన్న నిందితుడినీ ముంచంగిపుట్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు జీ మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 13న ఒడిస్సా లోని చిత్రకొండ బ్లాక్ నుండి అక్రమంగా 1373.72 కిలోల గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన కేసులో ఎ1 నిందితుడుగా ఉన్న మాధవ్ ను మండలంలోని కుజబంగి జంక్షన్ వద్ద అరెస్ట్ చేశామన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతున్నామని, ఈ కేసులో పరారీలో ఉన్న మిగతా నిందితులను కూడా త్వరలో పట్టుకుంటామని సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పీ నాని, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీ-2025 స్కాంపై సీబీఐ విచారణ జరపాలి



అక్రమాలకు బాధ్యత వహిస్తూ నారా లోకేశ్ రాజీనామా చేయాలి
పాడేరులో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 6:**డీఎస్సీ-2025లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలని పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు డిమాండ్ చేశారు. డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని కోరారు.వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం పిలుపు మేరకు పాడేరు జిల్లా కేంద్రంలో గురువారం మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ.. డీఎస్సీ-2025లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం పారదర్శకంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సమగ్ర దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని అన్నారు.రిలే నిరాహార దీక్షల్లో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, సుర్మాణి మత్యకొండంనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సీధరి మంగ్లన్నదొర, వంజారి సీతారాంనాయుడు, వైస్ ఎంపీపీలు కుంతూరు కనకాలమ్మ, కుడుముల సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార కమిటీ సంయుక్త కార్యదర్శి కూతంగి సూరిబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుబ్బడి శేఖర్, క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాంగి ఆంధ్రేయ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిర్మ పండన్న, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శరభ సూర్యనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశిరాణి తదితరులు పాల్గొన్నారు.ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు దీక్షలకు సంఘీభావం తెలిపారు.

## దగా డీఎస్సీకి నిరసనగా వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్ష



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 6** కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా డీఎస్సీని "దగా డీఎస్సీ"గా అభివర్ణిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విశాఖ తూర్పు నియోజకవర్గంలోని ఇసుకతోటలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
ఈ నిరాహార దీక్షలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ పరిశీలకురాలు పేడాడ రమణికుమారి పాల్గొని ప్రభుత్వ విధానాలను విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

## జియ్యమ్మవలసలో ఘనంగా ఆదివాసి ఉత్సవాలు.



**జియ్యమ్మవలస ఆగస్టు 06 పెన్ పవర్.**జియ్యమ్మవలస మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గిరిజన సాంప్రదాయ వాయిద్యాలతో గిరిజన మహిళలు థింసా,కోలాటం నృత్యాలు చేసి సందడి చేశారు.ఈ మేరకు నిమ్మక జయరాజు మాట్లాడుతూ,ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు వేడుకలను నిర్వహించామని, అన్నారు, ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసి ప్రజల హక్కులను పరిరక్షించుకోవడం వారి సాంస్కృతి సాంప్రదాయాలు భాషలు జీవన విధానాలను గౌరవించడం అలాగే భూమి అడవులు నీటి వనరులపై హక్కులను కాపాడాల్సిన బాధ్యత మన ఆదివాసి గిరిజనులపై ఉందని, పార్వతీపురం మన్యం జిల్లా ఆదివాసి సాంస్కృతికి నిలయంగా మారింది.సవర జాతాపు కొండ దొర గదభ కొండ సవర వంటి అనేక గిరిజన తెగలు తరతరాలుగా ఈ నేలపై నివసిస్తూ మన ప్రత్యేక సాంస్కృతి భాష ఆచారాలు సాంప్రదాయాలు జానపద కళలు ప్రకృతి పరిరక్షణకు విలువలను కాపాడలన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com